18వ వసంతంలోకి
నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
చిత్తూరు | తిరుపతి
బుధవారం | 5 ఫిబ్రవరి 2025 | పేజీలు 9

# సప్త వాహనాలపై గోవిందరాజస్వామి కటాక్షం



**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** తిరుపతి గోవిందరాజస్వామి వారి ఆలయంలో రథసప్తమి పర్వదినాన్ని పురస్కరించుకుని స్వామి, అమ్మవార్లు సప్త వాహనాలపై విహరించి భక్తులను కటాక్షించారు. మంగళవారం తెల్లవారుజామున 3 గంటలకు శ్రీచక్రత్తాళ్వార్‌ను ఊరేగింపుగా కపిలేశ్వరస్వామివారి ఆలయంలోని ఆళ్వారుతీర్థానికి వేంచేపు చేసి చక్రస్నానం నిర్వహించారు. అనంతరం ఉదయం 5.30 గంటలకు సూర్యప్రభ వాహనంతో వాహన సేవలు ప్రారంభమయ్యాయి. వరుసగా సూర్యప్రభ, హంస, హనుమంత, పెద్దశేష, ముత్యపుపందిరి, సర్వభూపాల వాహనాలపై స్వామివారు భక్తులకు కనువిందు చేశారు. సాయంత్రం 7 నుండి రాత్రి 8.30 గంటల వరకు విశేషమైన గరుడవాహనంపై స్వామివారు భక్తులకు దర్శనమివ్వనున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ డెప్యూటీ ఈఓ శాంతి, ఏఈవో ముని కృష్ణారెడ్డి, సూపరింటెండెంట్లు చిరంజీవి, శేషగిరి, టెంపుల్ ఇన్‌స్పెక్టర్ ధనంజయ పాల్గొన్నారు.

## అగ్రిగోల్డ్ భూముల్లో కొల్లగొడుతున్న

# ఖనిజం

**వేలాది టన్నుల క్వార్ట్ తవ్వకాలు**

**చోద్యం చూస్తున్న అధికారులు**



**గూడూరు, మేజర్‌న్యూస్:** పేదల నుంచి డిపాజిట్లు సేకరించి మోసం చేసిన అగ్రి గోల్డ్ సంస్థ భూముల్లో ఖనిజ సంపదను కొల్లగొడుతున్నా అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారు. డివిజన్ పరిధిలోని ఎగువరాజు పాళెం గ్రామంలో అగ్రిగోల్డ్ సంస్థ వందల ఎకరాలు సేకరించింది. డిపాజిటర్ల సొమ్ముకు భద్రత కల్పించాల్సిన సంస్థ వారికి శఠగోపం పెట్టి పెద్దఎత్తున వెనుకేసుకుందన్న ఆరోపణలు ఉన్నాయి. అందులో భాగంగా గూడూరు సమీపంలోని ఎగువరాజుపాళెం గ్రామం వద్ద సేకరించిన భూముల్లో యూకలిప్టస్, టేకు, ఇతర వాణిజ్య పంటలు సాగు చేసింది. అయితే గత ప్రభుత్వ హయాంలో డిపాజిటర్ల ఆందోళనతో అగ్రి గోల్డ్ సంస్థ ఆస్తులను స్వాధీనం చేసుకుంది. అందులో భాగంగా ఎగువరాజుపాళెం గ్రామంలోని ఆస్తులను కూడ స్వాధీనం చేసుకుని ప్రభుత్వం స్థానిక అధికారులు పోలీసులకు సమాచారం ఇచ్చినట్లు తెల్సింది. అయితే దశాబ్దాలు పాటు ఈ భూముల్లో పెరిగిన వృక్ష సంపదను ఇటీవల కొందరు నరికి సొమ్ము చేసుకుంటున్నా పర్యవేక్షణ చేయాల్సిన అధికారులు మామూళ్ల మత్తులో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నట్లు తెల్సింది. ఇదే అదునుగా ఈ భూముల్లో ఖనిజ సంపదను

మిగతా 2లో

## సీఎం చంద్రన్న, మంత్రి నారా లోకేష్ మాటలను

# శిరసావహిస్తా

**ఇన్‌చార్జ్ వేసుకోవాలని కొందరు నాపై కుట్ర పన్నుతున్నారు**

**నా వ్యక్తిత్వ హననానికి పాల్పడుతున్నారు**

**నన్ను, నా కుటుంబాన్ని మానసిక క్షోభకు గురి చేస్తున్నారు**

**అన్నం పెట్టిన తల్లిని కూడా బజారుకీడుస్తున్నారు**

**ఎమ్మెల్యేగా నిరంతరం ప్రజల కోసం పని చేస్తున్నా**

**ఇందుకు కారణమైన ప్రతి ఒక్కరిపై పరువునష్టం దావావేస్తా**

**ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం భావోద్వేగం**



**సత్యవేడు, మేజర్‌న్యూస్:** ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఆయన తనయులు నారా లోకేష్ బిక్షతో ఎమ్మెల్యేగా గెలిచిన తనను పక్కన పెట్టించి సత్యవేడు నియోజకవర్గానికి ఇన్చార్జి వేసుకోవాలని కొందరు ఇంతటి నీచానికి దిగజారుతున్నారాని ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం భావోగ్వేదానికి గురైయ్యారు. మంగళవారం పిచ్చాటూరులోని ఎంకేటీ కళ్యాణ మండపంలో ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం అధ్యక్షతన తెలుగుదేశం పార్టీ సత్యవేడు నియోజకవర్గ స్థాయి సమీక్షా సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ గతంలో వైసీపీలో ఉన్న తనకు ఓ పెత్తందారీ ఎమ్మెల్యే టికెట్టు రాకుండా చేశారని, అదేపార్టీలో ఎంపీ టికెట్టు ఇచ్చినా కాదని తృణప్రాయంగా బయటకు వచ్చేశానన్నారు. అలాంటి కష్ట సమయంలో నన్ను నారా చంద్రబాబునాయుడు, యువనేత నారాలోకేష్ ఆదరించి, అక్కున చేర్చుకొని ఎమ్మెల్యే టికెట్టు కూడా నాకు కేటాయించి తనను ఎమ్మెల్యేని చేశారన్నారు. దాన్ని జీర్ణించుకోలేని కొందరు ఎన్నికల సమయంలోనే తనను ఓడించి తద్వారా పార్టీ ఇన్చార్జి భాద్యతలు తీసుకోవాలని కుట్రతో తీవ్రంగా ప్రయత్నించి విఫలమైన సంగతి అందరికీ తెలిసిందే. అయితే దేవుని దయ, చంద్రన్న, లోకేష్ ఆశీస్సులు, ప్రజల చల్లని దీవెనలతో ఎమ్మెల్యేగా గెలుపొందానని ఆయన వెల్లడించారు. అప్పటి నుండి ప్రతి నిత్యంప్రజల్లో తిరుగుతూ ప్రభుత్వం, తెలుగుదేశంపార్టీ అమలు చేస్తున్న ప్రతి కార్యక్రమాన్ని ముందుకు తీసుకెళ్తూ క్రమ శిక్షణ కలిగిన కార్యకర్తలా నడుచుకుంటున్నానన్నారు. ఎలాగైనా ఇన్చార్జి వేసుకోవాలన్న తపన తీరని కొందరు నాపై కుట్ర పన్ని మహిళలతో తనకు, తన కుమారునికి అక్రమ సంబంధాలను అంటగట్టి అసత్య ప్రచారాలకు తెరలేపారని ఎమ్మెల్యే ఆవేదన వ్యక్తం చేశారు. తాను దళిత ఎమ్మెల్యేను కాబట్టే తనను, తన కుటుంబాన్ని మానసికంగా వేధించి క్షోభకు గురిచేస్తున్నారని, మిగిలిన 174నియోజకవర్గాల్లో ఇంత

మిగతా 2లో

## డిప్యూటీ మేయర్‌గా టీడీపీ అభ్యర్థి మునికృష్ణ

**ప్రకటించిన జేసీ శుభం బన్సల్**





**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** సోమవారం తిరుపతి నగరపాలక సంస్థ కౌన్సిల్ డిప్యూటీ మేయర్ ఎన్నికకు నిర్వహించిన ప్రత్యేక సమావేశం నందు కోరం లేనందున వాయిదా పడిన నేపథ్యంలో మంగళవారం ఉదయం 11 గం. నుండి ఎస్వీ యూనివర్సిటీ సెనేట్‌హాల్‌లో నిర్వహించిన తిరుపతి నగర పాలక సంస్థ డిప్యూటీ మేయర్ ఎన్నికల ప్రత్యేక సమావేశంలో 47మంది పాల్గొనగా మున్సిపల్ కౌన్సిల్ డిప్యూటీ మేయర్ అభ్యర్థిగా ఆర్సీ మునికృష్ణకు 26 మంది చేతులు ఎత్తి తమ మద్దతు తెలుపగా వైఎస్‌ఆర్సీపీ పార్టీ అభ్యర్థి టీ.భాస్కర్ రెడ్డికి 21 మంది చేతులు ఎత్తి మద్దతు పలుకగా మెజారిటీ సాధించిన టీడీపీ అభ్యర్థి ఆర్సీ మునికృష్ణ విజయం సాధించినట్లు జెసి ఎన్నికల ప్రిసైడింగ్

మిగతా 2లో

# వైభవంగా రథసప్తమి వేడుకలు



## ఆరుగురు ఎర్రచందనం స్మగ్లర్ల అరెస్టు

**9 దుంగలు స్వాధీనం**



**తిరుపతి ప్రెస్‌క్లబ్, మేజర్‌న్యూస్:** అన్నమయ్య జిల్లా వీరబల్లి ఫారెస్టు బీటు పరిధిలో ఆరుగురు ఎర్రచందనం స్మగ్లర్లను అరెస్టు చేయడంతో పాటు, వారి నుంచి 9ఎర్రచందనం దుంగలను ఎర్రచందనం టాస్క్ ఫోర్సు అధికారులు స్వాధీనం చేసుకున్నారు. టాస్క్‌ఫోర్స్ హెడ్ ఎల్.సుబ్బరాయుడు ప్రత్యేక కార్యాచరణ మేరకు టాస్క్‌ఫోర్సు ఎస్పీ పి.శ్రీనివాస్ అధ్వర్యంలో డిఎస్పి జి.బాలిరెడ్డి మార్గనిర్దేశకంలో ఆర్ఐ (ఆపరేషన్స్) కే.సురేష్ కుమార్ రెడ్డికి చెందిన ఆర్ఎస్ఐ

# డిప్యూటీ మేయర్‌గా టీడీపీ అభ్యర్థి మునికృష్ణ

(మొదటిపేజీ తరువాయి)




అధికారి శుభం బన్సల్ విజేతగా ప్రకటించారు. ఇందులో ఎంపీ గురుమూర్తి, ఎంఎల్ఏ ఆరణి శ్రీనివాసులు ఎక్స్ అఫిషియో సభ్యులు హాజరయ్యారు. ఎన్నికలు సజావుగా నిర్వహించడానికి సహకరించిన కార్పొరేటర్లందరికి ప్రజా ప్రతినిధులకు, అధికారులకు, పోలీస్ యంత్రాంగానికి, మున్సిపాల్ సిబ్బందికి,ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులకు జెసి ఎన్నికల ప్రిసైడింగ్ అధికారి కృతజ్ఞతలు తెలిపారు.

## తాగునీటి పరిశీలనకే క్రాష్ ప్రోగ్రామ్

**పెద్దపంజాణి, మేజర్‌న్యూస్:** గ్రామాలలో తాగునీటి సరఫరా నిర్వహణను క్షేత్రస్థాయిలో పరిశీలించేందుకు ప్రభుత్వ ఆదేశానుసారం క్రాష్ ప్రోగ్రామ్ నిర్వహిస్తున్నట్లు పెద్దపంజాణి మండల ఆర్డబ్ల్యూఎస్ అసిస్టెంట్ ఇంజనీర్ హేమలత తెలిపారు. మంగళవారం పెద్దపంజాణి మండలం పెద్దకాపల్లి గ్రామ పంచాయతీలోని గ్రామాలలో తాగునీటి సరఫరా, పారిశుద్ధ్య నిర్వహణకార్యక్రమాలను ఎంపిడిఓ బాలాజీ,పంచాయతీ విస్తరణ అధికారి శారదా దేవి, ఆర్డబ్ల్యూఎస్ ఏఈ హేమలత, ఎంసిఓ సుధాకర్, పంచాయతీ కార్యదర్శి వినోద్, ఇంజనీరింగ్ అసిస్టెంట్ రామకృష్ణ పరిశీలించారు.



## విద్యార్థులకు క్యాన్సర్‌పై అవగాహన సదస్సు

**గూడూరు రూరల్, మేజర్‌న్యూస్:** ప్రపంచ క్యాన్సర్ దినోత్సవం లక్ష్యం: ఈ ప్రాణాంతక వ్యాధి





నివారణ, గుర్తింపు మరియు చికిత్స గురించి ప్రజలకు అవగాహన కల్పించడం. నారాయణ ఇంజనీరింగ్ కళాశాల గూడూరులో క్యాన్సర్ పై అవగాహన సదస్సు మంగళవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా విచ్చేసిన రిసోర్స్ పర్సన్ గూడూరు ఏరియా ఆసుపత్రి సూపరెండెంట్ డాక్టర్, షేక్ షరీనా మాట్లాడుతు 2025 ప్రపంచ క్యాన్సర్ దినోత్సవం యొక్క థీమ్: "యునైటెడ్ బై యునిక్""ప్రపంచవ్యాప్తంగా క్యాన్సర్ సంరక్షణ మరియు ఆరోగ్య వ్యవస్థలలో ప్రజా కేంద్రీకృత విధానం వైపు ప్రాథమిక మార్పు కోసం ఈ ప్రచారం పిలుపునిస్తుంది". ఈ థీమ్ వ్యక్తిగత కథలను కేంద్రంగా ఉంచుతుంది. క్యాన్సర్ను తరచుగా నిశ్శబ్ద కిల్లర్ అని పిలుస్తారు ఎందుకంటే ఇది లక్షణాలు స్పష్టంగా కనిపించే ముందు నెలలు లేదా సంవత్సరాల వరకు గుర్తించబడకుండా అభివృద్ధి చెందుతుంది. ఊపిరితిత్తులు, ప్యాంక్రియాటిక్ మరియు అండాశయ క్యాన్సర్ వంటి అనేక రకాల క్యాన్సర్లు శరీరంలో నిశ్శబ్దంగా అభివృద్ధి చెందుతాయి, ప్రారంభ దశల్లో స్పష్టమైన హెచ్చరిక సంకేతాలను చూపించవు. గుర్తించదగిన లక్షణాలు కనిపించే సమయానికి, వ్యాధి తరచుగా అభివృద్ధి చెందుతుంది, చికిత్సను మరింత సవాలుగా చేస్తుంది. క్యాన్సర్లో ప్రజల కేంద్రీకృత సంరక్షణ అవసరం. ఈ కార్యక్రమం నందు పాల్గొన్న కళాశాల ప్రిన్సిపాల్ డా.వి.రవిప్రసాద్, వైస్ ప్రిన్సిపాల్ డా.జెవి.భాస్కర్ మాట్లాడుతు ప్రతి సంవత్సరం ఫిబ్రవరి 4న, ఈ ప్రాణాంతక వ్యాధి నివారణ, గుర్తింపు మరియు చికిత్స గురించి ప్రజలకు అవగాహన కల్పించడానికి ప్రపంచ క్యాన్సర్ దినోత్సవాన్ని జరుపుకుంటారు అని విద్యార్థులకు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఉమెన్స్ ఫోరం కో ఆర్డినేటర్ స్వర్ణ, ఏటి కొండారెడ్డి వివిధ విభాగాధిపతులు, అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా ప్రపంచ క్యాన్సర్ దినోత్సవం

**పలమనేరు, మేజర్‌న్యూస్:** స్థానిక ఎస్.వి.సి. ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జంతు శాస్త్రం, వృక్ష శాస్త్రం, విభాగాల సంయుక్త ఆధ్వర్యంలో ప్రపంచ క్యాన్సర్ దినోత్సవాన్ని నిర్వహించడం జరిగింది. ప్రిన్సిపాల్ డాక్టర్ వెంకటేశులు మాట్లాడుతూ క్యాన్సర్ను ప్రాథమిక దశలో నివారించవచ్చునని తెలిపారు. ఆహారపు అలవాట్లల్లో మార్పు అనేది జీవన శైలిలో ఎంతో ప్రభావాన్ని చూపుతుంది. కాబట్టి జంక్ ఫుడ్ కు దూరంగా ఉండాలని ఆరోగ్యకరమైన ఆహార నియమాలను పాటించాలని క్రమ పద్ధతిలో చేసే వ్యాయామం వలన క్యాన్సర్ ను నియంత్రించవచ్చునని తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ఏ జయశంకర్, హేమలత, డాక్టర్లు శశికళ, బెనజీర్, సురేష్ కుమార్, బాలాజీ, రాజేష్ బాబు, రజని, పావని, తాసీన, లా తోపాటు అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.




# సీఎం చంద్రన్న, మంత్రి నారా లోకేష్ మాటలను శిరసావహిస్తా

(మొదటిపేజీ తరువాయి)

నీచానికి ఒడిగట్ట గలరా..? అంటూ ఎమ్మెల్యే ప్రశ్నించారు. చివరికి తనకు అన్నం పెట్టిన తల్లులను బజారుకీడ్చడం కుట్రదారులకే చెల్లిందన్నారు. సర్పంచ్ స్థాయి నుండి నేటి వరకు సుమారు 50 సంవత్సరాల సుదీర్ఘ రాజకీయ జీవితంలో ఉన్న తాను ఇలాంటి వాటికి భయపడేది లేదని, ధైర్యంగా ఎదుర్కొంటానని, దీనికి కారణమైన వారిపై చట్ట ప్రకారం తప్పక చర్యలు తీసుకుంటానని ఆయన స్పష్టం చేశారు. నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు సహకారంతో ఎప్పటిలాగే నిత్యం ప్రజల్లో ఉంటూ ప్రజల కష్టాలను తెలుసుకుంటూ, నా ప్రాణం ఉన్నంత వరకు కూడా ప్రజా సేవకు అంకితం అవుతానని ఎమ్మెల్యే అన్నారు. కష్టకాలంలో నాకు ఎమ్మెల్యే టికెట్ ఇచ్చి నన్ను గెలిపించిన నారా చంద్రబాబు నాయుడుకి, నారా లోకేష్ మాటకు శిరసావహిస్తానని వారు ఎలా చెబితే అలా నడుచుకుంటానని ఎమ్మెల్యే ఆదిమూలం స్పష్టం చేశారు.

# అగ్రిగోల్డ్ భూముల్లో కొల్లగొడుతున్న ఖనిజం

(మొదటిపేజీ తరువాయి)

గుర్తించిన మరి కొందరు భారీ ఎత్తున తవ్వకాలు సాగిస్తున్నట్లు తెల్సింది. ఈ భూముల్లో క్వార్ట్జ్ ఖనిజం నిక్షేపాలు పెద్ద ఎత్తున ఉన్నట్లు తేలింది. దీంతో కొందరు అక్రమార్కులు లక్ష టన్నులు పైగా తవ్వకాలు చేసి నిల్వ చేసినట్లు తెల్సింది. కొద్ది రోజులుగా తవ్వకాలు చేసిన ఖనిజాన్ని అడ్డదారుల్లో తరలిస్తున్నట్లు తెల్సింది. ఖనిజ తవ్వకాలు, రవాణ జిల్లాలో నిషేధం ఉన్నా ఇక్కడ తవ్విన ఖనిజాన్ని అడ్డదారుల్లో తరలించడానికి పోలీసులు, మైనింగ్ అధికారుల సహకారంతో యదేచ్ఛగా తరలి పోతున్నట్లు తెల్సింది. ఇటీవల అగ్రి గోల్డ్ భూముల్లో అక్రమాలపై గ్రామస్తులు అడ్డు తగలడంతో అక్రమార్కులు స్తబ్దుగా ఉన్నట్లు తెల్సింది. అగ్రి గోల్డ్ బాధితులకు ఇప్పటికీ చెల్లింపులు లేక పోగా ఆ సంస్థ ఆస్తులను కొల్ల గొట్టేందుకు నాయకులు గద్దల్లా కాసుకుని ఉన్నట్లు ఆరోపణలు వస్తున్నాయి. ఇప్పటికే ఆ భూముల్లో తవ్వి అక్కడ నిల్వ ఉన్న క్వార్ట్జ్ ఖనిజాన్ని స్వాధీనం చేసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు. ఇకనైనా అధికారులు అగ్రి గోల్డ్ సంస్థ ఆస్తులు కాపాడడంతోపాటు ఆ భూముల్లో ఉన్న ఖనిజ సంపదను కాపాడాల్సి ఉంది.

## ఆరుగురు ఎర్రచందనం స్మగ్లర్ల అరెస్టు

(మొదటిపేజీ తరువాయి)

కేఎస్కే లింగాధర్ టీమ్ స్థానిక ఎఫ్బీఒ జి.అనిల్ కుమార్‌తో కలిసి సోమవారం నుంచి అన్నమయ్య జిల్లా వీరబల్లి అటవీ ప్రాంతంలో కూంబింగ్ చేపట్టారు.వీరు ఆ ప్రాంతంలోని ఎంట్రీ, ఎగ్జిట్ పాయింట్లను తనిఖీ చేసుకుంటూ వెళుతూ మంగళవారం ఉదయం వీరబల్లి మండలం జరికోన వద్దకు చేరుకున్నారు. అక్కడ కొంత మంది వ్యక్తులు ఎర్రచందనం దుంగలను మోసుకుని వెళుతూ కనిపించారు.వారిని హెచ్చరించినా ఖాతరు చేయకపోవడంతో వారిని చుట్టుముట్టే ప్రయత్నం చేశారు.కాగా వారిలో కొందరు పారిపోగా, వెంబడించి ఆరుగురిని పట్టుకోగలిగారు. ఆ ప్రాంతంలో వెతుకగా 9ఎర్రచందనం దుంగలు లభించాయి. పట్టుబడిన వారిని తమిళనాడు రాష్ట్రానికి చెందిన వారిగా గుర్తించారు.వారిని అరెస్టు చేసి, దుంగలతో సహా తిరుపతి టాస్క్ ఫోర్సు పోలీసు స్టేషన్‌కు తరలించారు. పారి పోయిన వారి కోసం ముమ్మరంగా గాలింపు చర్యలు చేపట్టారు. ఈ కేసును నమోదు చేసుకున్న ఎస్ఐ ఎండి. రఫీ కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. ఈ సమావేశంలో డిఎస్పీలు వి.శ్రీనివాసరెడ్డి, ఎండి షరీఫ్ తదితరులు పాల్గొన్నారు.

# సమష్టి పోరాటంతోనే క్యాన్సర్ నియంత్రణ

### మంత్రి సత్యకుమార్ యాదవ్ స్పష్టీకరణ



**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** ప్రజలు, స్వచ్ఛంద సంస్థలు, ప్రభుత్వ సమిష్టి పోరాటంతోనే క్యాన్సర్ మహమ్మారిని నియంత్రించడం సాధ్యమవుతుందని రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ స్పష్టం చేశారు. తిరుపతిలో మంగళవారం మీడియా సమావేశంలో మంత్రి మాట్లాడుతూ ప్రస్తుతం క్యాన్సర్ వ్యాధి ప్రపంచంలోని అన్ని దేశాలకూ పెను సవాలుగా మారిందన్నారు. ప్రపంచ వ్యాప్తంగా సంభవిస్తున్న మరణాలలో 17.5 శాతం మేర కేవలం క్యాన్సర్ వ్యాధి కారణంగానే సంభవిస్తున్నాయని ఆయన వివరించారు. ఆంధ్రప్రదేశ్ లో 9.93శాతం మేర క్యాన్సర్ మరణాలు నమోదవుతున్నాయన్నారు. క్యాన్సర్ వ్యాధిపై ప్రజల్లో అవగాహన లేకపోవటం, నివారణ చర్యలు చేపట్టకపోవటం, ముందస్తు పరీక్షలు నిర్వహించకపోవటం, తద్వారా సరైన చికిత్స అందకపోవటం ఇందుకు కారణాలుగా భావిస్తున్నామని ఆయన చెప్పారు. వ్యాధిపై అవగాహన లేని కారణంగా ప్రజలు ఆర్థికంగా చితికిపోయి ప్రాణాలు పోగొట్టుకునే పరిస్థితులు ఏర్పడుతున్నాయన్నారు. అయితే క్యాన్సర్ వ్యాధి సోకిన వారిలో 65 శాతానికిపైగా సరైన చికిత్స ద్వారా వ్యాధిని తగ్గించుకుని పునర్జీవనం పొందుతున్నారన్న విషయాన్ని అందరూ గుర్తించాల్సిన అవసరం వుందన్నారు. జన్యుపరమైన క్యాన్సర్‌కు తప్ప, ఇతర రకాలైన క్యాన్సర్ వ్యాధులన్నింటికి ప్రస్తుతం చికిత్స అందుబాటులో వుందన్నారు. ఈ అంశాలపై ప్రజల్లో అవగాహన పెంపొందించి క్యాన్సర్ మరణాలను తగ్గించే లక్ష్యంతో ఏటా ఫిబ్రవరి 4వ తేదీన ప్రపంచ క్యాన్సర్ దినంగా పాటిస్తున్నామని మంత్రి వివరించారు. క్యాన్సర్ వ్యాధి నిర్ధారణ కోసం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ముందస్తు వైద్య పరీక్షలను పెద్దయెత్తున నిర్వహిస్తున్నాయని ఆయన చెప్పారు. గత నవంబర్ 14 నుండి రాష్ట్ర వ్యాప్తంగా 4 కోట్ల మందికి పైగా ప్రజలకు క్యాన్సర్ ప్రాథమిక స్క్రీనింగ్ పరీక్షలను నిర్వహించేందుకు ప్రభుత్వం శ్రీకారం చుట్టిందన్నారు. ప్రధానంగా ఓరల్ క్యాన్సర్, బ్రెస్ట్ క్యాన్సర్, సర్వైకల్ క్యాన్సర్ వ్యాధులకు ప్రస్తుతం ఉచితంగా పరీక్షలు నిర్వహిస్తున్నామని ఆయన చెప్పారు. దానికి అనుగుణంగా 1500 బృందాలను నియమించామన్నారు. ఇందులో 155 మంది సూపర్ స్పెషలిస్టులు, 238 మంది స్పెషలిస్టులను, 4వేలమంది ఏఎన్ఎంలు, 4వేలమంది వైద్యాధికారులు, 18 వేల మంది ఆరోగ్య కార్యకర్తలను బృందాలుగా ఏర్పాటు చేశామని తెలిపారు. వీరి ఆధ్వర్యంలో ప్రతి గ్రామంలో వున్న ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్‌లో ఉచిత క్యాన్సర్ ప్రాథమిక పరీక్షలు నిర్వహిస్తున్నామని వివరించారు. ఇప్పటి వరకూ 71 లక్షల మందికి పైగా ప్రజలకు ప్రాథమిక క్యాన్సర్ పరీక్షలు నిర్వహించగా ఇందులో 66 వేల మంది అనుమానితులుగా తేలారన్నారు. వీరిని బోధనా ఆస్పత్రులకు చెందిన ప్రివెంటివ్ అంకాలజీ యూనిట్లకు రిఫర్ చేశామని తెలిపారు. అక్కడ వారికి వ్యాధి సోకిందా లేదా అన్న విషయాన్ని వైద్య పరీక్షల ద్వారా నిర్ధారిస్తారన్నారు. దీనికోసం ప్రతి ఆస్పత్రిలో ప్రతి మంగళవారం, గురువారంలలో గ్రీన్ ఛానల్‌ను ఏర్పాటు చేసి రద్దీని తగ్గించేందుకు ప్రయత్నిస్తున్నామన్నారు. సమష్టిగా పోరాటం చేసి కరోనా వ్యాధిని ఏవిధంగా నియంత్రించామో అదే విధంగా ప్రజలు, స్వచ్ఛంద సంస్థలు, సెలబ్రిటీలు, మీడియా సమిష్టిగా క్రుషి చేసి క్యాన్సర్ వ్యాధి నియంత్రణకు ప్రభుత్వానికి సహకరించాలన్నారు. క్యాన్సర్ వ్యాధిని జయించిన సినీ నటి గౌతమి ఈ వ్యాధిపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు సహకరిస్తానని ప్రభుత్వానికి చెప్పారని, ఇందుకు ఆమెకు తాను ధన్యవాదాలు తెలియ చేస్తున్నానని మంత్రి సత్యకుమార్ యాదవ్ వివరించారు. జీవనశైలి, ఆహారపుటలవాట్లలో మార్పుల ద్వారా క్యాన్సర్ వ్యాధిని మనం నియంత్రించుకోవచ్చని ఆయన తెలిపారు. రాబోయే మూడేళ్ల కాలంలో ప్రతి జిల్లాలోనూ కేంద్ర ప్రభుత్వ సహకారంతో క్యాన్సర్ డే కేర్ సెంటర్ ను ఏర్పాటు చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందన్నారు. క్యాన్సర్ నివారణకు ప్రభుత్వం చేస్తున్న క్రుషిలో ప్రజలు కూడా భాగస్వాములు కావాల్సిన అవసరం వుందని ఈ సందర్భంగా మంత్రి పిలుపునిచ్చారు.

## డీజీపీకి ఎస్పీ శుభాకాంక్షలు

**తిరుపతి ప్రెస్‌క్లబ్, మేజర్‌న్యూస్:** నూతన ఏపీ డీజీపీగా భాధ్యతలు చేపట్టిన హరీష్‌కుమార్ గుప్తాను మంగళవారం ఎర్రచందనం అక్రమ రవాణా నిరోధక టాస్క్‌ఫోర్స్ (ఆర్ఎస్ఏఎస్టీ ఎఫ్) ఎస్పీ పి.శ్రీనివాస్ మర్యాద పూర్వకంగా కలిశారు. మంగళవారం విజయవాడలోని డిజిపి కార్యాలయంలో కలిసి డీజీపీకి పూల మొక్కను బహుకరించి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం డిజిపికి టాస్క్ ఫోర్స్ పనితీరు గురించి ఎస్పీ వివరించారు. ఆపరేషన్స్‌లో చేపడుతున్న కూంబింగ్ వివరాలు, సాంకేతికంగా తీసుకుంటున్న చర్యలు గురించి తెలియజేశారు. ఎర్రచందనం అక్రమ రవాణాను అరికట్టడానికి మరింతగా కృషి చేయాలని డిజిపి హరీష్ కుమార్ గుప్తా సూచించారు.



## ప్రపంచ క్యాన్సర్ దినోత్సవం

**పూతలపట్టు, మేజర్‌న్యూస్:** ఎస్వీ నర్సింగ్ కళాశాల ప్రిన్సిపల్ టి.దేవి ప్రియ ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్, ఇతర అధ్యాపకులు ఆధ్వర్యంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, పూతలపట్టు సహకారంతో ప్రపంచ క్యాన్సర్ దినోత్సవం నిర్వహించారు. కళాశాల ఎన్ఎస్ఎస్ వాలంటీర్స్, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది ఉమ్మడిగా క్యాన్సర్‌పై అవగాహన సదస్సు, ర్యాలీ నిర్వహించారు. మంగళవారం క్యాన్సర్ దినోత్సవం సందర్భంగా అవగాహన సదస్సులో క్యాన్సర్ అంటే ఏమి క్యాన్సర్ రావడానికి గల కారణాలు క్యాన్సర్ రకాలు, క్యాన్సర్ రాకుండా ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి వంటి వాటిపై అవగాహన కల్పించారు. అలాగే క్యాన్సర్ ఎన్నో రకాలుగా ఉన్నాయి అని అందులో రొమ్ము, గర్భాశయ, నోటి క్యాన్సర్‌ల గురించి వివరంగా తెలియజేశారు. ఈ కార్యక్రమానికి పూతలపట్టు మెడికల్ ఆఫీసర్ డాక్టర్ ప్రియాంక, సిహెచ్ఓ శ్రీనివాస ముర్తి, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.




## ప్రతి కుటుంబానికి జియోటాగింగ్ తప్పనిసరి

**పెద్దపంజాణి, మేజర్‌న్యూస్:** ప్రతి కుటుంబం జియో టాగింగ్ చేసుకోవడం తప్పనిసరని పెద్దపంజాణి ఎంపీడీఓ బాలాజీ, పంచాయతీ విస్తరణ అధికారి శారదాదేవి పేర్కొన్నారు. మంగళవారం రాయలపేట సచివాలయాన్ని వారు ఆకస్మికంగా తనిఖీ చేశారు. వారు మాట్లాడుతూ సచివాలయ సిబ్బంది తప్పనిసరిగా క్షేత్రస్థాయిలో పర్యటించి హౌస్ హెల్డ్ జియో టాగింగ్ పూర్తి చేయాలని సిబ్బందికి తెలిపారు. రాయలపేటలో జరుగుతున్న సర్వే కార్యక్రమాలను వారు పరిశీలించారు. సర్వే వివరాలను సచివాలయ సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. రాయలపేట సచివాలయంలోని సచివాలయ ఉద్యోగస్తులు అన్ని రికార్డులు సక్రమంగా నిర్వహించాలని, సమయ పాలన పాటించాలని సిబ్బందిని ఆదేశించారు.



## అమ్మవారి హుండీ లెక్కింపు



**సూళ్లూరుపేట, మేజర్‌న్యూస్:** కాళ్లంగి నది ఒడ్డున వెలసి ఉన్న శ్రీ చెంగాళమ్మ పరమేశ్వరి అమ్మవారి పరాకామణి(హుండీ లెక్కింపు) దేవాదాయ శాఖ, ఇన్స్పెక్టర్ సిహెచ్.శ్రీనివాస బాబు పర్యవేక్షణలో, సహాయ కమీషనరు, కార్యనిర్వహణాధికారి బి.ప్రసన్నలక్ష్మీ సమక్షంలో మంగళవారం హుండీ లెక్కింపు పూర్తి చేశారు. 105రోజులకు రూ.53,23,998లు నగదు, విదేశీకరెన్సీ, యుఎస్ఏ డాలర్స్-31, సింగపూర్ డాలర్-4, సౌదీ రియాల్స్-50, యుఏఇ దిరహమ్స్5, ఇంగ్లాండ్ పౌండ్స్-10, మలేషియా-12రింగట్స్, ఆస్ట్రేలియా డాలర్స్-50, టివిఏ హుంద్ర క్రౌనర్-200, సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఒమన్-1, ఆదాయం చేకూరినది. ఈ కార్యక్ర మంలో దేవస్థానం సిబ్బంది, మెప్మా సభ్యులు, విశ్రాంతి బ్యాంకు ఉద్యోగులు, రెవెన్యూ శాఖ సిబ్బంది. పాల్గొన్నారు.

## తెదేపాతోనే నాయీబ్రాహ్మణులకు గుర్తింపు

**గూడూరు రూరల్, మేజర్‌న్యూస్:** ఎమ్మెల్యే పాశిం సునీల్‌కుమార్ సూచనల మేరకు నాయి బ్రాహ్మణుల సోదరుల ఆత్మీయ సమావేశం గూడూరు పట్టణంలోని క్యాంప్ కార్యాలయంలో జరిగింది. ముఖ్యఅతిథిగా ఆంధ్రప్రదేశ్ నాయి బ్రాహ్మణ వెల్ఫేర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ ఛైర్మెన్ రుద్రకోట సదాశివమ్ మాట్లాడుతూ దేశంలో ఎక్కడాలేని విధంగా మన రాష్ట్రం లో నందమూరి తారకరామారావు 1989లో నాయిబ్రాహ్మణ ఫెడరేషనను విశాల దృక్పధంతో ప్రారంభించారు. బడుగు బలహీనవర్గాల ఆశాజ్యోతి నారాచంద్రబాబు నాయుడు నాయీబ్రాహ్మణ ఫెడరేషనను కార్పొరేషన్‌గా మార్చారు. చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలోనే నాయీ బ్రాహ్మణులకు 1.33లక్షల మందికి ఫెడరేషన్ ద్వారా రుణాలు ఇచ్చారు. తెలుగు దేశం ప్రభుత్వంతోనే నాయిబ్రాహ్మణులకు గుర్తింపు వచ్చిందన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యనిర్వాక కార్యదర్శి శీలం కిరణ్ కుమార్, జిల్లా అధికార ప్రతినిధి చెంచురామయ్య, పట్టణ అధ్యక్షులు పులిమి శ్రీనివాసరావు, పార్లమెంట్ క్రిస్టియన్ అధ్యక్షులు ఇశ్రాయేలు కుమార్, నియోజకవర్గ మైనారిటీ అధ్యక్షులు అబ్దుల్ రహీమ్, బీసీ నాయకులు పిల్లెల శ్రీనివాసులు, దేవరపల్లి భాస్కర్, సుబ్రహ్మణ్యం, ఈదర శ్రీనివాసులు, గురునాదం, గోపాల్, మాధవ పాల్గొన్నారు.



# సామాజిక ఆరోగ్య కేంద్రం డీసీహెచ్ఎస్ తనిఖీ

**పెనుమూరు, మేజర్‌న్యూస్:** ఆసుపత్రికి వచ్చే ప్రజ లకు మెరుగైన వైద్యసేవలు అందించాలని జిల్లా కోఆర్డినేటర్ ఆఫ్ హాస్పిటల్ సర్వీసెస్ (డీసీహెచ్ఎస్) ప్రభావతి అన్నారు. మంగళవారం పెనుమూరులోని సామాజిక ఆరోగ్య కేంద్రాన్ని వారు తనిఖీ చేశారు. ఆరోగ్య కేంద్రంలోని రికార్డులను పరిశీలించారు. వ్యాక్సినేషన్ గది, ప్రసూతి గది, రక్త పరీక్షల గదితోపాటు ఆరోగ్య కేంద్ర ప్రాంగణాన్ని పరిశీలించారు. వైద్యాధికారి మాట్లాడుతూ సామాజిక ప్రజలకు అధికారులు అందుబాటులో ఉండాలని, సకాలంలో రోగులకు వైద్య సేవలు అందించి జిల్లాస్థాయిలో ఆరోగ్య కేంద్రానికి మంచి పేరు తీసుకురావాలని సూచించారు. అనంతరం ఆమె సామాజిక ఆరోగ్య కేంద్రంలో పలు శాఖలలో క్షేత్రస్థాయిలో పరిశీలించడం జరిగింది. ఆరోగ్య కేంద్ర పరిసర ప్రాంతంలో 50 పడకల ఆసుపత్రి నిర్మాణంలో నిలిచిపోయి పలును పరిశీలించడం జరిగింది. అనంతరం విలేకరులతో మాట్లాడుతూ నందమూరి సామాజిక ఆరోగ్య కేంద్రం లో సౌకర్యాలు కొరత ఉందని త్వరలోనే వైద్య సౌకర్యాలు అందించేందుకు అదనపు గదులు ఏర్పాటుకై జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి పనులు చేపట్టేందుకు చర్యలు చేపడతామన్నారు. కేంద్రంలో అదనపు బెడ్లు లేకపోవడంతోనే రోగులకు వైద్య చికిత్సలు అందించడంలో కష్టంగా ఉందని వైద్య బృందం ఆమె దృష్టికి తీసుకురావడం జరిగిందని తెలిపారు. పెనుమూరు సామాజిక ఆరోగ్య కేంద్రంలో క్షయ వ్యాధి నిర్వహణ లో వైద్యాధికారుల సేవలను ఆమె సంతృప్తి వ్యక్తం చేశారు. వారి వెంట మండల వైద్యాధికారి కృష్ణ సుధా, హెడ్ నర్స్ నిర్మలాదేవి, సంధ్య, సీనియర్ ఫార్మసీ అధికారి ఇర్షాద్, టెక్నికల్ అధికారులు సంతోష్, చలపతి, వైద్య బృందం పాల్గొన్నారు.



## 11:30 గంటలైనా తెరుచుకోని వ్యవసాయ కార్యాలయం

**సమయపాలన పాటించని వ్యవసాయాధికారి**




**వి.కోట, మేజర్‌న్యూస్:**

చిత్తూరు జిల్లా వి.కోట మండల వ్యవసాయ అధికారి సమయపాలన పాటించడం లేదు. ప్రభుత్వం నిర్దేశిత సమయంలో కార్యాలయం తీర్చుకోవడం లేదు. మంగళవారం సాగు సలహాల కోసం పలువురు రైతులు 9 గంటల నుండి వ్యవసాయ కార్యాలయం వద్ద అధికారి కోసం ఎదురు చూశారు. 11:30 గంటలు గడిచిన అధికారి కార్యాలయం తెరవలేదు.రైతులు ఎదురుచూసి చూసి హొసూరు మంటూ వెనుతిరిగారు. అనంతరం తీరిగ్గా అధికారి కార్యాలయం తెరిచారు. నిబంధనల మేరకు 10 గంటలకు వ్యవసాయ కార్యాలయం తెరుచుకోవాలి. అధికారి విధులకు హాజరు కావాలి. అయితే ఈ నిబంధనలను వ్యవసాయ అధికారి పాటించడం లేదు. దీంతో రైతులు సలహాల కోసం ప్రైవేటు ఎరువుల దుకాణదారులను ఆశ్రయించాల్సిన దుస్థితి నెలకొంది. జిల్లా కలెక్టర్ స్పందించి విధులు పట్ల తీవ్ర నిర్లక్ష్యం ప్రదర్శిస్తున్న వ్యవసాయ అధికారిపై చర్యలు తీసుకొని సకాలంలో రైతులకు అందుబాటులో ఉండేలా చూడాలని వారు కోరుతున్నారు.

## 9న సాంస్కృతిక, సంప్రదాయ కార్యక్రమాలు

**గూడూరు రూరల్, మేజర్‌న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వం సంస్కృతిక శాఖ వారి సౌజన్యంతో సేవా సదన్ వెంకటగిరి ఆధ్వర్యంలో ఈనెల 9న ఆదివారం సాయంత్రం 5 గంటల నుండి రాత్రి 9వరకు ఆర్వీఎం బాయ్స్ హైస్కూల్ లో జరుగు తెలుగు సంస్కృతిక సాంప్రదాయాలపై అవగాహన కల్పించడమే ఈ యొక్క కార్యక్రమ ముఖ్య ఉద్దేశ్యమని పాస్ అధ్యక్షులు దగ్గోలు సురేంద్ర బాబు తెలిపారు. నేటి సమాజంలో పిల్లలు, యువతీ యువకులలో సంస్కృతిక సంప్రదాయాలు అవగాహన లేనితరుణంలో భారత దేశమంటే సంప్రదాయానికి పెట్టింది పేరు. పల్లె జానపద కళలు, చెక్కభజన పండరి భజన కోలాట కోలాహాల పండగల పల్లె వెలుగులే సంస్కృతిక సాంప్రదాయ పండగలు. అలనాడు వీధి బాగోతాలే సంస్కృతిక నాటికలే భారత దేశ సంప్రదాయాలు. భరతనాట్యం కథాకళి కూచిపూడి అంటూ జానపద ఫోక్ నృత్యాలు ఎంతో ఆకర్షణీయం అలాంటి చక్కటి చూడ చక్కనివాతావరణాన్ని నేటి పిల్లలలో యువతరంలోను మరల కలగాలన్న ఆలోచనతో నిర్వహించే మాయి సంస్కృతిక సాంప్రదాయాల కార్యక్రమాలు. గూడూరు ప్రజా అభ్యుదయ సేవా సమితి కార్యాలయంలో పాస్ సభ్యులు సేవా సదన్ వెంకటగిరి ఆధ్వర్యంలో జరుగు సంస్కృతిక సంప్రదాయ కార్యక్రమాల కరపత్రంను ఆవిష్కరించారు. సాంప్రదాయాలకు పెట్టింది పేరు భారతదేశం అని ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు కానీ నేటి యువతరంలోనూ పిల్లల్లోనూ ఈ యొక్క సంస్కృతిక సాంప్రదాయాల పై అవగాహన కల్పించడమే ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశం అంటూ ఈ కార్యక్రమాలను చేపడుతున్న సేవాసదన్ వారికి హృదయపూర్వక అభినందనలు తెలియజేస్తూ ఇలాంటి కార్యక్రమాలు మరి ఎన్నో చేయాలని మనసారాకోరుకుంటూ భారత మాతాకీ జై తెలుగుజాతిని కాపాడండి భారత దేశ సంస్కృతిక సాంప్రదాయాలను కాపాడండి అని ఆయన కొనియాడారు. ఈ కార్యక్రమంలో అచల గురువు దయానంద స్వామి, సిహెచ్ వెంకటేశ్వర్లు, కనుపూరు రాజా, షేక్ సయ్యద్ భాష, దాసరి భాస్కరరావు, పర్వతాల భాస్కర్ గౌడ్, సుశాంత్ భూషణ్ (చందు) తదితరులు పాల్గొన్నారు.



# ఎంజీఎం హాస్పిటల్స్‌లో ఘనంగా రథ సప్తమి వేడుకలు

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తి ఎంజీఎం హాస్పిటల్స్‌లో మంగళవారం రోజు రథ సప్తమి వేడుకలను హాస్పిటల్ డైరెక్టర్ గుడ్లూరు మయూర్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. వేద పండితుల ఆశీర్వచనములు హోమం వంటి కార్యక్రమాలతో శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఈ రథ సప్తమి వేడుకల్లో పాల్గొన్న ఎంజీఎం హాస్పిటల్స్ డైరెక్టర్ గుడ్లూరు మయూర్ మాట్లాడుతూ ప్రజలందరూ ఆయురారోగ్యాలతో ఉండాలని సూర్య భగవానుని ప్రార్థించానని తెలిపారు. శ్రీకాళహస్తి ప్రజల ఆరోగ్య దృష్ట్యా ఎంజీఎం హాస్పిటల్స్ స్థాపించడం జరిగిందని అతి తక్కువ ఖర్చుతో వైద్య సేవలు అందుబాటులో వుంటాయని, ఎన్టీఆర్ వైద్య సేవ. ప్రముఖ ఇన్సూరెన్సు కంపెనీల ద్వారా పూర్తి ఉచితంగా 24 గంటలు వైద్య సేవలు అందుబాటులో వుంటాయని ఈ అవకాశాన్ని శ్రీకాళహస్తి పరిసర ప్రాంత ప్రజలు సద్వినియోగ పరచుకొనగలరని తెలిపారు. ఈ రథసప్తమి వేడుకల్లో హాస్పిటల్స్ మెడికల్ సూపరింటెండెంట్ వివేక్ చైతన్య. డాక్టర్లు. సిబ్బంది పాల్గొన్నారు.



## వైభవంగా స్వామి అమ్మవార్ల గ్రామోత్సవం

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానంలో రథసప్తమి సందర్భంగా శ్రీ జ్ఞాన ప్రసూనాంబ సమేత శ్రీకాళహస్తీశ్వర స్వామి సూర్యప్రభ చప్పర వాహనాలపై నగరోత్సవాన్ని కనులు పండుగ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టెంపుల్ సూపర్డెంట్ అండ్ సి.ఎస్.ఓ నాగభూషణం యాదవ్ టెంపుల్ ఇన్స్పెక్టర్ హరి యాదవ్. దేవస్థానం అధికారులు సిబ్బంది భక్తులు పాల్గొన్నారు.





**సూర్య భగవానుడికి ప్రత్యేక అభిషేకాలు:** శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానంలో రుద్ర పాదాల వద్ద ఉన్న చతుర్ముఖ సూర్య భగవాన్ ఆలయంలో రథసప్తమి సందర్భంగా శ్రీ చతుర్ముఖ సూర్య భగవాన్ స్వామికి పలు రకాల సుగంధ ద్రవ్యాలతో శ్రీ చతుర్ముఖ సూర్య భగవాన్ స్వామివారికి ప్రత్యేకంగా అభిషేకించి దూపదీప నైవేద్యాలను సమర్పించారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం ప్రధాన అర్చకులు కరుణాకరన్ గురుకుల్ దేవస్థానం పౌరోహితుడు అర్ధగిరి టెంపుల్ సూపర్డెంట్ అండ్ సి.ఎస్.ఓ నాగభూషణం యాదవ్, ఇన్‌స్పెక్టర్ హరి యాదవ్. ఆలయ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

## తుమ్మలగుంటలో వైభవంగా రథసప్తమి వేడుకలు

### -సప్త వాహనాలపై కల్యాణ వెంకన్న విహారం

**తిరుపతిరూరల్, మేజర్‌న్యూస్:** తుమ్మలగుంటలో రథసప్తమి వేడుకలు ఎంతో వైభవంగా జరిగాయి. తిరుపతి నగరంతో పాటు చుట్టు పక్కల ప్రాంతాల నుంచి పెద్ద ఎత్తున భక్తులు తరలివచ్చారు. ముఖ్యంగా రథసప్తమి రోజున ఒకే రోజు ఉదయం నుంచి రాత్రి వరకు సప్త వాహనాల్లో భక్తులకు స్వామివారు కనువిందు చేయనుండడంతో భక్తుల రద్దీ విపరీతంగా పెరిగింది. మంగళవారం ఉదయం స్వామివారు సూర్యప్రభ వాహనంపై గ్రామంలోని ప్రధాన వీధుల్లో ఊరేగారు. ప్రధాన ఆలయంలోని మూలమూర్తికి ప్రత్యేక అలంకరణ, దైనందిన పూజాదికాలు నిర్వహించారు. భక్తుల గోవింద నామ స్మరణలు, కర్పూర హారతుల నడుమ స్వామి వారి వాహన సేవలు కన్నుల పండువుగా జరిగాయి. ఆలయ వ్యవస్థాపక అధ్యక్షులు చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి, చెవిరెడ్డి లక్ష్మీ దంపతులు వాహన సేవల్లో పాల్గొని స్వామి వారి మొక్కులు తీర్చుకున్నారు.



**సప్త వాహనాలపై కల్యాణ వెంకన్న విహారం:** ఉదయం 6 గంటల నుంచి 8.30 గంటల వరకు సూర్యప్రభ వాహనంపై స్వామి వారు భక్తులను కటాక్షించారు. ఆ తరువాత చిన్న శేష వాహనం, గరుడ వాహనం, హనుమంత వాహనాలపై విహరించిన స్వామివారు భక్తుల కు అభయహస్తంతో ఆశీస్సులు అందించారు. అనంతరం శ్రీవారి ఆలయ పుష్కరిణిలో వైఖానస ఆగమోక్తంగా చక్రతాళ్వార్ కు తిరుమంజనం నిర్వహించి చక్రస్నానం ఆచరించారు. అనంతరం సాయంత్రం 5 గంటల నుంచి స్వామి వారు కల్పవృక్ష వాహనం, సర్వభూపాల వాహనం, చంద్రప్రభ వాహనాలపై అధిరోహించి భక్తులకు దర్శనమిచ్చారు. రథసప్తమి పర్వదినాన సూర్యప్రభ వాహన సేవ తరువాత జరిగిన పుష్కరిణిలో సాగిన చక్రస్నానంకు భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చారు.

## రైతులకు ఎరువులు కొరత లేకుండా చర్యలు తీసుకోండి

### – నగరి ఎమ్మెల్యే గాలి భాను ప్రకాష్



**నగరి, మేజర్‌న్యూస్:** వ్యవసాయం సీజన్ పనులు ప్రారంభం అయినందున నగరి నియోజకవర్గంలో ఎరువులు కొరత లేకుండా చూడాలని, అందుకు అవసరమైన స్టాక్ అందుబా టులో ఉండేటట్లు చర్యలు తీసుకోవాలని, రైతుల సమస్యలు వెంటనే పరిష్కారం చేసేట్లు వ్యవసాయ శాఖ సిబ్బంది సిద్ధంగా ఉండేట్లు చూడాలని వ్యవసాయ అధికారులను ఆదేశించిన ఎమ్మెల్యే గాలి భాను ప్రకాష్. సమావేశంలో నగరి ఏడిఏ సౌభాగ్య లక్ష్మి, పుత్తూరు ఏడిఏ రమేష్ పాల్గొన్నారు.

## కరుణాకర్‌రెడ్డి నీ మైండ్ దిమ్మ తిరిగి బ్లాక్ అయిందా

- కరుణాకర్ రెడ్డి నీకు నీ కొడుక్కి ఇక రాజకీయ చరిత్ర ముగిసింది
- దుర్మార్గమైన రాజకీయాలు చేసే నిన్ను ఆ దేవుడే శిక్ష విధించాడు
- దేవుణ్ణి మోసం చేశావు నీ జీవితానికి ఇదే తగిన గుణపాఠం
- తిరుపతి ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు



**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** దేవుడు పేరు చెప్పి కుట్టిల రాజకీయాలు చేయడం నీకు వెన్నతో పెట్టిన విద్య ఎందుకంటే నిన్ను నమ్ముకున్న వాళ్ళకి ఏ రోజు నువ్వు మంచి చేయలేదు అందువల్లే మొన్న జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో ఘోరంగా ఓడిపోయారు అని తిరుపతి ఎమ్మెల్యే దుయ్యపట్టారు మంగళవారం ఒక ప్రైవేటు హోటల్లో జరిగిన పత్రికా సమావేశంలో ఆయన మాట్లాడుతూ తిరుపతి మాజీ ఎమ్మెల్యే మాజీ టిటిడి బోర్డు చైర్మన్ భూమన కరుణాకర్ రెడ్డి గురించి మాట్లాడుతూ... నిన్న జరిగిన తిరుపతి నగరపాలక సంస్థ డిప్యూటీ మేయర్ ఎన్నికల్లో నువ్వు చేసిన రాజకీయాలు అంతా ఇంతా కాదు నువ్వు చెప్పే ప్రతి



మాట నీతిలేని మాటల్లా మేము భావిస్తున్నాము, ఎందుకంటే నువ్వు కుట్ర రాజకీయాలు కుతంత్ర వర్గపోరాటాలు మీ సంస్కారానికి వదిలేస్తున్నాం ఇకనైనా గుర్తుపెట్టుకో కరుణాకర్ రెడ్డి కూటమి ప్రభుత్వం అంటే ఏంటని గుర్తుపెట్టుకో మా దెబ్బకి నీ మైండ్ బ్లాక్ అయ్యి రాజకీయాలకు స్వస్థపలికేలాగా మా నిర్ణయాలు ఉంటాయి. ఇకనైనా నీ రాజకీయాలు మానుకొని ప్రశాంత జీవితంలోకి అడుగుపెట్టుకో నీవల్ల నీ కొడుకు వల్ల తిరుపతి నగరపాలక సంస్థ అభివృద్ధికి నోచుకోక ఉన్న సొమ్మును మీ రాజకీయాలకు వాడుకొని నగర అభివృద్ధికి ఏమాత్రం తోడ్ప డకుండా దిగజారుడు రాజకీయాలు చేశారు, నీ వల్ల నువ్వు చేసిన నీతిమాలిని పనుల వల్ల నువ్వు చెప్పే అబద్ధాల వల్ల నువ్వు చేసే ప్రమాణాలు వల్ల చివరికి నీ కొడుక్కి రాజకీయ భవిష్యత్తు లేకుండా పోయింది ఇకనైనా బుద్ధి తెచ్చుకొని నీతి న్యాయంగా బతుకుమని కూటమి ప్రభుత్వం హెచ్చరిస్తుంది. ఈ కూటం ప్రభుత్వం ఏమాత్రం ఇవ్వదు ఇకనైనా బుద్ధి తెచ్చుకొని రాజకీయాలను పక్కనపెట్టి ప్రశాంతంగా దైవ సన్నిధికి వెళ్ళిపోవడం తప్ప మరేమార్గం లేదని స్పష్టం చేశారు.

## తుడా పార్కుల నిర్వహణలోపం కనిపిస్తే చర్యలు తప్పవు

### – హెచ్చరించిన తుడా ఉపాధ్యక్షురాలు ఎన్.మౌర్య

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** తిరుపతి పట్టణాభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న పార్కుల్లో నిర్వహణ.లోపం కనిపిస్తే సంబంధిత కాంట్రాక్టర్, అధికారులపై కఠినచర్యలు తీసుకుంటామని తుడా ఉపాధ్యక్షులు ఎన్.మౌర్య హెచ్చరించారు. మంగళవారం తిరుపతి నగరంలో తుడా ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న బైరాగిపట్టెడ లోని బాబు జగజ్జీవన్ రామ పార్కు, శ్రీనివాస్ పార్కు, కపిలతీర్థం ఎన్.జి.వో కాలనీలోని పార్కును అధికారులతో కలసి.పరిశీలించారు. ఈ సందర్భంగా ఉపాధ్యక్షులు మాట్లాడుతూ తుడా ఆధ్వర్యంలో అన్ని ప్రాంతాలలో నిర్వహిస్తున్న.పార్కులు సుబ్రంగా ఉంచాలని అన్నారు. మరమ్మతులకు గురైన ఆట వస్తువులు బాగు చేయాలని అన్నారు. మొక్కలు ఎండి పోకుండా నీరు పెట్టాలని అన్నారు. ఎండిపోయిన మొక్కలు తొలగించి కొత్త మొక్కలు నాటాలని, అలాగే పచ్చిక ఏర్పాటు చేయాలని అన్నారు. వాకర్స్ ప్రతి రోజు పార్కులో నడిచేందుకు వీలుగా అన్ని సౌకర్యాలు కల్పించాలని అన్నారు. పార్కుల నిర్వహణలో లోపం కనిపిస్తే కఠినచర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఉపాధ్యక్షులు వెంట ఈఈ. రవీంద్ర, ఉద్యానవన శాఖాధికారి మాలతి, తదితరులు ఉన్నారు.



## తిరుచ్చి వాహనంపై ఊరేగిన వేణుగోపాల స్వామి

**కార్వేటినగరం మేజర్‌న్యూస్:** కార్వేటి నగరంలో వెలసిన రుక్మిణి సత్యభామ సమేత శ్రీ వేణుగోపాల స్వామి ఆలయంలో రథసప్తమి సందర్భంగా మంగళవారం ఉదయం ఆలయంలో స్వామి వారిని సుప్రభాతతో సేవతో మేల్కొల్పి, అనంతరం ఉత్సవమూర్తులు సర్వాంగ సుందరంగా అలంకరించి వేదపండితులు మంత్రచారి నడుమ ఊరేగుతూ భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు, భక్తులు కర్పూర హారతులు ఇచ్చి మొక్కులు తీర్చుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధికారి సురేష కుమార్, ప్రధాన అర్చకులు సిబ్బంది పాల్గొన్నారు.

**బంగారమ్మకు నోట్లతో అలంకరణ:** కార్వేటినగరం మేజర్‌న్యూస్: కార్వేటి నగరంలో వెలసిన గ్రామ దేవత శ్రీ బంగారమ్మ ఆలయంలో మంగళవారం రాధ సప్తమి సందర్భంగా అమ్మవారికి, పాలు, పెరుగు ,తేనె, హరిద్రవం, పసుపు, కుంకుమ అభిషేకం నిర్వహించారు. అమ్మ వారికి నోట్లతో ప్రత్యేకంగా అలంకరించారు. మధ్యాహ్నం ఆలయం వద్ద మహిళలు భక్తిశ్రద్ధలతో పొంగళ్ళు పెట్టి నైవేద్యం సమర్పించి, రాహుకాలం పూజలు కుంకుమార్చనలు నిర్వహించారు. ఆలయం దర్శించుకున్న భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు కొప్పేటి ప్రసాద్, ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్ , ఉపాధ్యక్షులు రంగనాథ మొదలియార్, కమిటీ సభ్యులు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.





## నామాల కాలువలో భక్తుల పుణ్యస్నానాలు

**రామచంద్రపురం, మేజర్‌న్యూస్:** మండలంలోని నడవలూరు నెన్నూరు పంచాయతీల మధ్య ఉన్న శ్రీవారు స్నానం చేసి నామాలు ధరించిన నామాల కాలువలో మంగళవారం రథసప్తమి పర్వదినాన్ని పురస్కరించుకొని పరిసర ప్రాంతాల నుండి అనేకమంది భక్తులు వచ్చి నామాల కాలువలో పుణ్యస్నానాలు ఆచరించారు. అనంతరం కాలువ గట్టుపైన ఆది వారం లభ్యమైన శ్రీవారి పాదాలు ప్రక్కన శ్రీవారి చిత్రపటాన్ని ఉంచి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం భక్తులందరికీ తీర్థప్రసాదాలను పలువురు భక్తులు అందించారు. శ్రీవారు స్నానం చేసి నామాలు ధరించిన ఈ యొక్క కాలంలో పుణ్యస్నానాలు చేయడం ద్వారా సకల పాపాలు తొలుగి స్వామివారి అనుగ్రహం ఉంటుందని భక్తుల విశ్వాసం అని గ్రామస్తులు తెలుపుతున్నారు.



# మా కాళ్లు కాలుతున్నా మీకు సేవ చేయాల గోవిందా .. ఇదెక్కడి న్యాయం గోవిందా...

**- మధ్యాహ్నం కాళ్లు కాలుతున్న రోడ్డు మీద నీళ్లు పోసే దిక్కులేదు**
**- టీటీడీ నిర్లక్ష్యానికి ఇదే సాక్ష్యం**
**- కాళ్లు మాడుతున్న వాహన సేవలను మోయాల్సిందే**
**- ఎండ వేడిమికి భక్తులు పరుగో పరుగు**

**తిరుపతిబ్యూరో, మేజర్‌న్యూస్:** సంవత్సరంలో తిరుమల తిరుపతి దేవస్థానం అతి వైభవంగా నిర్వహించే పండుగల్లో అతి పవిత్రమైన రోజుగా భావించే రథసప్తమి పండుగ ఒకటి అలాంటి పండుగనాడు తిరుపతిలోని శ్రీ గోవింద రాజు స్వామి వారికి వాహన సేవలు జరపడం ఆనవాయితీ, ఈ సంవత్సరం కూడా మంగళవారం అంటే నిన్న జరిగిన గోవిందరాజు స్వామి ఉత్సవ వాహనాల సేవల్లో భాగంగా శేష వాహనంపై ఊరేగించే సందర్భంలో టిటిడి అధికారులు వాహనం వెళుతున్నప్పుడు ముందు భాగంలో మంచినీళ్ళ లారీతో రోడ్లు ను తడుపుకుంటూ వెళుతుంటారు ,మంగళవారం మధ్యాహ్నం 12:30 నుంచి 1:30 గంటలు మిట్ట మధ్యాహ్నం కళాకారులు, నృత్య ,కోలాటాలు ప్రదర్శనలతో వాహనం ముందు వెళుతున్నారు ఎండవేడిమికి కింద రోడ్డులో ఎక్కువ వేడి ఉండడంతో నీళ్ల ట్యాంకర్ నీళ్ళు పోస్తూ వెళుతున్నది, కొంత మేరకు వెళ్ళిన తర్వాత ట్యాంకర్లలో నీళ్లు అయిపోవడంతో ట్యాంకర్ల వాళ్ళు వెళ్లిపోయారు. ఆ మిగిలిన ప్రదేశంలో వాహన సేవలు మోయాలంటే ఖచ్చితంగా నీళ్లు రోడ్డును తడపాల్సిందే అలాంటి సందర్భంలో నీళ్లు లేవని ట్యాంకర్ వాళ్లు వెళ్లిపోవడం చాలా బాధాకరమని మిగతా ప్రదేశంలో వాహన సేవలు మూయాలంటే ఎండ తాకిడికి వాహన సేవకులు కాళ్లు మాడిపోతున్నాయి. నీళ్ల కోసం అధికారులు ప్రయత్నించిన అందుబాటులో ట్యాంకర్ లేకపోవడంతో అటు వాహన సేవకులు, ఇటు నృత్యం చేసే కళాకారులు ఎండ తాకిడికి నీడకు రావలసిన పరిస్థితి ఏర్పడింది. టీటీడీ అధికారులు వాహన సేవకుల్ని బతిమాలిన వాహనాలను మోసే సేవకులు ఎండ తాటికి వారివల్ల కాదని కరాకండిగా చెప్పేశారు. దాంతో టీటీడీ అధికారులు వాహన సెవకుల్ని బతిమలాడి వారికి నచ్చజెప్పి వాహన సేవను పూర్తి చేశారు. దీనిపై అటు భక్తులు ఇటు వాహన సేవకులు, ప్రజలు టీటీడీ అధికారులు చేస్తున్న పనులు సరిగా లేవని ఇలాంటి పరిస్థితులు రాకుండా చూసుకోవాలని ఆగ్రహం వ్యక్తం చేశారు.






## శ్రీసిటీని సందర్శించిన
# జపాన్-ఎహైమ్ రాష్ట్ర ప్రతినిధులు

**తడ (శ్రీసిటీ) మేజర్‌న్యూస్ :** పెట్టుబడి అవకాశాల పరిశీలనలో భాగంగా జపాన్‌లోని ఎహైమ్ రాష్ట్రానికి చెందిన 25 మంది ఉన్నత స్థాయి ప్రతినిధి బృందం శ్రీసిటీని సందర్శించింది. గవర్నర్ టోకిహిరో నకమురా నేతృత్వంలో విచ్చేసిన బృందానికి శ్రీసిటీ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ రవీంద్ర సన్నారెడ్డి సాదర స్వాగతం పలికారు. శ్రీసిటీ ప్రత్యేకతలు, వివిధ రంగాలకు చెందిన అంతర్జాతీయ పరిశ్రమల ఉనికి గురించి వివరించారు. ఎహైమ్ కు చెందిన వ్యక్తిగత సంరక్షణ ఉత్పత్తుల తయారీ పరిశ్రమ యూనిచార్మ్ సహా 30 కు పైగా జపాన్ కంపెనీల ఏర్పాటుతో దేశంలో రెండవ అతిపెద్ద జపనీస్ పరిశ్రమల కేంద్రంగా శ్రీసిటీ అవతరించిందని చెప్పారు. గవర్నర్ అడిగిన ఓ ప్రశ్నకు సమాధానమిస్తూ, ఆంధ్రప్రదేశ్ పెట్టుబడిదారుల అనుకూల విధానాలను డా. సన్నారెడ్డి హైలైట్ చేశారు. వేగవంతమైన అనుమతులు, రంగాల వారి నిర్దిష్ట ప్రోత్సాహకాలు, 'స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్' తదితర అంశాల గురించి వివరించారు. శ్రీసిటీలో పరిశ్రమల స్థాపనతో బలమైన ఉనికిని చాటాలంటూ ఎహైమ్ రాష్ట్ర పారిశ్రామికవేత్తలను ఆయన ఆహ్వానించారు. పర్యటనలో పరిశ్రమల ఏర్పాటు, పెట్టుబడి అవకాశాలు, శ్రీసిటీ సమగ్ర పారిశ్రామిక పర్యావరణ వ్యవస్థ అంశాలపై ప్రతినిధి బృందం చురుగ్గా చర్చలు జరిపింది. ప్రపంచ శ్రేణి పారిశ్రామిక పార్కును అభివృద్ధి చేయడంలో యాజమాన్య కృషిని అభినందించిన గవర్నర్ నకమురా, శ్రీసిటీలోని విశాల స్థలం, అద్భుత మౌలిక సదుపాయాలు, పెట్టుబడిదారులకు అనువైన పారిశ్రామిక వాతావరణాన్ని ప్రశంసించారు. శ్రీసిటీలో ఉన్న జపనీస్ పారిశ్రామిక ప్రవాస సిబ్బంది పట్ల కనబరుస్తున్న శ్రద్ధను కొనియాడుతూ, శ్రీసిటీతో బలమైన వ్యాపార బంధం కోసం తాము ఎదురు చూస్తున్నామని వ్యాఖ్యానించారు. ప్రతినిధి బృందంలో ఎహైమ్ అసెంబ్లీ ఛైర్మన్ హిరోమాసా మియాకే తో పాటు ప్రభుత్వం, బ్యాంకింగ్ రంగం, వివిధ వ్యాపార సంఘాల ఉన్నతాధికారులు పాల్గొన్నారు. శ్రీసిటీ అధునాతన మౌలిక వసతులను వీక్షించిన ప్రతినిధులు, డైకిన్ ఏసీల తయారీ పరిశ్రమను సందర్శించి, అక్కడ కార్యకలాపాలను పరిశీలించారు. ప్లాంట్ అధికారులతో చర్చించారు. కాగా, సుమిటోమో వంటి ప్రధాన సంస్థల ఉనికితో నౌకా నిర్మాణం, కాగితం తయారీ, రసాయనాలు, ఖచ్చితత్వ యంత్రాల తయారీకి ఎహైమ్ రాష్ట్రం ప్రధాన కేంద్రంగా ఉంది. ప్రపంచ సుస్థిరత లక్ష్యాలకు అనుగుణంగా పునరుత్పాదక శక్తి, అధునాతన పరికరాల తయారీలోనూ ఈ రాష్ట్రం మంచి పురోగతిని సాధిస్తోందని శ్రీ సిటీ ప్రతినిధులు తెలిపారు.



## కొత్తపల్లి మిట్ట జెడ్పీ హై స్కూల్ ను సందర్శించిన పంచాయతీరాజ్ ఈఈ చంద్రశేఖర్ రెడ్డి



**ఎస్ఆర్ పురం మేజర్ న్యూస్:** కొత్తపల్లి మిట్ట జడ్పీ ఉన్నత పాఠశాలను, అంగన్వాడి స్కూల్ ను పంచాయతీరాజ్ ఈ ఈ చంద్రశేఖర్ రెడ్డి ఆకస్మికంగా తనిఖీ చేశారు ఈ సందర్భంగా ఆయన మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు అనంతరం పాఠశాలలో ప్రార్థన సమయంలో పిల్లలు ఎండకు అస్వస్థకు గురవుతున్నారని దీనికి కూలింగ్ షిట్ ఏర్పాటు చేయాలని స్కూల్ కమిటీ చైర్మన్ మరియు ప్రధాన ఉపాధ్యాయులు కోరారు దీనికి ఆయన సానుకూలంగా స్పందించి తన వంతు కృషి చేస్తానని తెలిపారు ఈ కార్యక్రమంలో పంచాయతీ రాజ్ డి ఈ ఈ ఆనంద్ రెడ్డి స్కూల్ కమిటీ చైర్మన్ ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# తిరుచానూరులో వైభవంగా రథసప్తమి వేడుకలు

**- సప్త వాహనల్లో సిరులతల్లి పద్మావతి అమ్మవారి అభయం**



**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** తిరుచానూరు శ్రీ పద్మావతి అమ్మవారి ఆలయంలో మంగళవారం రథసప్తమి వేడుకలు వైభవంగా నిర్వహిస్తున్నారు ఉదయం భానుని రేఖలు సూర్యప్రభ వాహనంలో కొలువైన అమ్మవారిపై ప్రసరించడాన్ని భక్తులు దర్శించుకుని ఆనందపరవశులయ్యారు. ఉదయం 7 గంటలకు సూర్యప్రభ వాహనంతో ప్రారంభమై మధ్యాహ్నం 2 గంటల వరకు అమ్మవారు హంస, అశ్వ, గరుడ, చిన్నశేష వాహనాలపై విహరించి భక్తులకు దర్శనమిచ్చారు. సాయంత్రం 3.30 నుండి 4.30 గంటల వరకు స్నపనతిరుమంజనం వేడుకగా నిర్వహించారు. ఇందులో పాలు, పెరుగు, తేనె, కొబ్బరి నీళ్లు, పసుపు, చందనంలతో అమ్మవారిని విశేషంగా అభిషేకించారు. సాయంత్రం 6 గంటల నుండి అమ్మవారు చంద్రప్రభ, గజ వాహనంపై దర్శనమివ్వనున్నారు.

**సూర్యనారాయణస్వామివారి ఆలయంలో ...** తిరుచానూరులోని శ్రీ పద్మావతి అమ్మవారి ఆలయానికి అనుబంధంగా ఉన్న శ్రీసూర్యనారాయణస్వామివారి ఆలయంలో ఉదయం 6 గంటలకు స్వామివారు అశ్వవాహనాన్ని అధిష్టించి భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా టీటీడీ హిందూ ధర్మప్రచారపరిషత్, దాససాహిత్య ప్రాజెక్టు, ఎస్వీ సంగీత, నృత్య కళాశాల బృందాల కోలాటాలు, చెక్కభజనలు, భక్తులను ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో ఆలయ డెప్యూటీ ఈవో గోవింద రాజన్, ఏఈవో దేవరాజులు, సూపరింటెండెంట్ శ్రీ రమేష్, టెంపుల్ ఇన్స్పెక్టర్ సుభాష్ ఇతర అధికారులు, విశేష సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.




# ఇంటర్మీడియట్ ప్రాక్టికల్ పరీక్షలను పకడ్బందీగా నిర్వహించండి

**- డిఆర్ఓ మోహన్ కుమార్**

**చిత్తూరు ప్రతినిధి, మేజర్‌న్యూస్ :** జిల్లాలో ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షలు 2025 లో భాగంగా ఫిబ్రవరి 5 నుండి ఫిబ్రవరి 20 వరకు నిర్వహిస్తున్న ప్రాక్టికల్ పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలని డి ఆర్ ఓ కె. మోహన్ కుమార్ పేర్కొన్నారు. మంగళవారం సాయంత్రం జిల్లా సచివాలయంలోని డిఆర్ఓ ఛాంబర్ వద్ద గల సమావేశపు మందిరంలో ప్రాక్టికల్ పరీక్షల నిర్వహణ సంబంధిత అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డి ఆర్ ఓ మాట్లాడుతూ జిల్లాలో ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షలు 2025 లో భాగంగా ఫిబ్రవరి 5 నుండి 20 తేదీ వరకు మూడు విడతల్లో మొదటి, ద్వితీయ సంవత్సరానికి సంబందించి ప్రాక్టికల్ పరీక్షలను 69 సెంటర్ల(ఒకేషనల్ సెంటర్లతో కలిపి)లో నిర్వహించడం జరుగుతుందని, మొదటి, ద్వితీయ సంవత్సరానికి సంబందించి 12,311 మంది విద్యార్థులు ఈ పరీక్షలకు హాజరు కానున్నట్లు తెలిపారు. ఒకేషనల్ కోర్సులకు సంబందించి ఫిబ్రవరి 5 నుండి 9 వరకు 11 కేంద్రాలలో నిర్వహించడం జరుగుతుందనన్నారు. పరీక్షా కేంద్రాల వద్ద ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసు వారు చర్యలు చేపట్టాలని, సకాలంలో విద్యార్థులు పరీక్షా కేంద్రాలకు ఆర్ టి సి వారు బస్సులను నడపాలని, పరీక్షా కేంద్రాలలో విద్యుత్ అంతరాయం లేకుండా ట్రాన్స్కో అధికారులు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఇంటర్మీడియట్ ప్రాక్టికల్ పరీక్షలను సమర్థవంతంగా నిర్వహించుటలో సంబందిత శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలన్నారు. ఈ సమావేశంలో ఆర్ ఐ ఓ సయ్యద్ మౌలా, స్పెషల్ ఆఫీసర్ దయానంద రాజు, జిల్లా పరీక్షల నిర్వాహణ కమిటీ సభ్యులు బాల సుబ్రమణ్యం రాజు, నిర్మలా కుమారి, శరత్ చంద్ర శేఖర్, హేమలత, వెంకటరమణ రెడ్డి, చిత్తూరు డి వై ఈ ఓ చంద్రశేఖర్ ఇతర సంబందిత అధికారులు పాల్గొన్నారు.



# గుండె పోటు పట్ల అప్రమత్తంగా ఉందాం

**– ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ విజయలక్ష్మి**

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తి నియోజకవర్గం ప్రజలు గుండె పోటు వచ్చినపుడు అప్రమత్తంగా ఉండాలని శ్రీకాళహస్తి ప్రభుత్వ ప్రాంతీయ ఆస్పత్రి పర్యవేక్షకురాలు డాక్టర్ విజయలక్ష్మి ఒక ప్రకటనలో తెలిపారు. శ్రీకాళహస్తి ప్రభుత్వ ప్రాంతీయ ఆస్పత్రిలో మంగళవారం గుండె పోటు లక్షణాలు, తీసుకోవలసిన జాగ్రత్తలు గురించి అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ విజయలక్ష్మి మాట్లాడుతూ.. ఛాతి నొప్పి, ఎడమ భుజం లాగడం. ఆకస్మిక ఆయాసం, గుండెదడ.. స్పృహ కోల్పోవడం గుండె పోటు లక్షణాలు అన్నారు. గుండె పోటు వచ్చిన మొదటి గంటలో 108కి ఫోన్ చేస్తే వారు సమీపంలోని సామాజిక ఆరోగ్య కేంద్రం లేదా ప్రభుత్వ ప్రాంతీయ ఆస్పత్రికి తీసుకెళ్తారన్నారు. వైద్యులు ప్రాథమిక పరీక్షలు నిర్వహించి. మొదటి గంటలోనే 45వేలు విలువ చేసే టెనెక్టెప్లెస్ ఇంజక్షన్ ఉచితంగా అందించి ప్రాణాలు కాపాడాతరని డాక్టర్ విజయలక్ష్మి చెప్పారు. అన్ని సర్వజన ఆస్పత్రుల్లో లేదా ఎన్టీఆర్ ఆరోగ్య సేవ ద్వారా గుర్తింపు పొందిన ప్రైవేటు ఆస్పత్రుల్లో ఆంజియోప్లాస్టీ, బైపాస్ సర్జరీ చికిత్సలు అందుబాటులో ఉంటాయని కూడా ఆమె తెలియచేశారు. గుండె పోటు వచ్చినపుడు మొదటి గంట చాలా కీలకమని. ప్రాణాలు కాపాడుకోవడానికి గుండె పోటు బాధితులు ఈ వైద్య సేవలు వినియోగించు కోవాలని డాక్టర్ విజయలక్ష్మి విజ్ఞప్తి చేశారు. ఈ సదస్సులో ఆర్ఎంవో డాక్టర్ మధు తదితరులు పాల్గొన్నారు.

## ఆనందమ్మ పార్థివ దేహానికి నివాళులు అర్పించిన బృందమ్మ



**రేణిగుంట, మేజర్‌న్యూస్:** రేణిగుంట తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు ముని చంద్రారెడ్డి తల్లి మృతి చెందడంతో మాజీ మంత్రి ,శ్రీకాళహస్తి నియోజకవర్గ ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి తల్లి బృందమ్మ ఆనందమ్మ పార్థివ దేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు.

## సూర్య నమస్కారంతో అవయవాలు కదలిక

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** రథసప్తమి సందర్భంగా శ్రీకాళహస్తి వేదాం బింగిమలి సురేష్ గార్డెన్స్‌లో శ్రీ శివ సాయి యోగా సెంటర్ ఆధ్వర్యంలో రథసప్తమి సామూహిక సూర్య నమస్కారం కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో మాస్టర్ సుజాత ఆధ్వర్యంలో జరిగింది. ఈ కార్యక్రమంలో అంతర్జాతీయ యోగా మాస్టర్ శ్రీధర్‌రెడ్డి, ఎస్పీ జ్యువెలర్స్ అధినేత సాయిచరణ్. యోగా విద్యార్థులు పాల్గొన్నారు. ఈ కార్యక్ర మంలో అరగంట సూర్య నమస్కారాలు చేసి ఆరోగ్యంపై భద్రత గురించి అవగాహన కల్పిం చారు. ఈ సందర్భంగా మాస్టర్ మాట్లాడుతూ ప్రస్తుతం ఉన్న కాల పరిస్థితిలో ప్రతి ఒక్కరూ సూర్య నమస్కరం నేర్చుకొని పాటించడం వల్ల ఆరోగ్యంగా ఉండొ చ్చని తెలిపారు. ఈ ఒక్క సూర్య నమస్కారం ప్రతి అవయము కదిలి శరీరం ఉత్సాహంగా ఉంటుందని తెలిపారు అన్నారు. యోగ ముద్రాలపై ఓంకారంపై ప్రతి ఒక్కరు అవగాహన కల్పించారు.



## సాంఘిక సంక్షేమ వసతి గృహం తనిఖీ



**పెద్దపంజాణి, మేజర్‌న్యూస్:** మండలంలోని, రాయలపేటలోని సాంఘిక సంక్షేమ వసతి గృహాన్ని పెద్దపంజాణి ఎంపీడీవో బాలాజీ మంగళ వారం తనిఖీ చేశారు. 38 మంది విద్యార్థులకు గాను 33 మంది విద్యార్థులు హాజరయ్యారని హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ కుసుమ తెలిపారు.హాస్టల్ విద్యార్థులకు అందుతున్న సదుపాయాలు,ఆహార నాణ్యత గురించి విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులు మంచి ప్రవర్తనతో శ్రద్ధగా విద్యను అభ్యసించాలని, మంచి నడవడికతో ప్రతి విద్యార్థి మంచి విద్యార్థిగా పేరు తెచ్చుకోవాలని ఎంపీడీవో బాలాజీ విద్యార్థులకు తెలియజేశారు. అనంతరం వంటగదిని పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పంచా యతీ కార్యదర్శులు ఆంజప్ప, వినోద్, మహిళా సంరక్షణ కార్యదర్శి స్పందన పాల్గొన్నారు.

## జీడి నెల్లూరు నియోజకవర్గ కార్యదర్శిగా గోవిందస్వామి, అధ్యక్షురాలుగా జయ కుమారి



**ఎస్ఆర్‌పురం మేజర్‌న్యూస్:** జీడి నెల్లూరు నియోజకవర్గం ముఖ్యుల సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి కోదండయ్య పాల్గొన్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మంగళవారం నియోజకవర్గంలో ఉన్న కార్మికుల సమస్యపైన వెంటనే స్పందించి పరిష్కరించే దిశగా ఏఐటీయుసీ ముందుండి సమస్యలు పరిష్కరించే విధంగా నియోజకవర్గం నాయకత్వం పనిచేయాలని కోరారు. నియోజకవర్గంలో ఉన్న ప్రభుత్వ పాఠశాలలో పనిచేయు స్వీపర్లు (ఆయమ్మ)లు, గ్రీన్ అంబాసిడర్ బిల్డింగ్ ఆటోఅంగన్వాడీ ఆశ మధ్యాహ్నం భోజనం కార్మికులతో పాటు పాఠశాలల్లో సమస్యల పైన ,పంచాయతీలో పనిచేసే గ్రీన్ అంబాసిడర్ కార్మికులు సమస్యలతో పాటు వేతనాలు పెంచుకునే విధంగా భవిష్యత్తు పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. అనంతరం నూతన కమిటీని 21 మందితో ఎన్నుకున్నారు. గంగాధర్ నెల్లూరు నియోజకవర్గ కార్యదర్శిగా గోవిందస్వామి అధ్యక్షురాలుగా జయకుమారిని ఎన్నుకున్నారు. వర్కింగ్ ప్రెసిడెంట్‌గా రాధమ్మ కృష్ణమూర్తి ఆర్గనైజింగ్ సెక్రటరీగా మోహన్ ఉపాధ్యక్షులుగా రాధా తులసి నిర్మల మల్లీశ్వరి సహాయ కార్యదర్శిగా కోకిల చాముండేశ్వరి మురళి మనీ ఇంద్రాణి మంజుల, ఎగ్జిక్యూటివ్ సభ్యులుగా నూతన కమిటీ ఏర్పాటు చేశారు.

# అంగన్వాడీలకు ఇచ్చిన హామీలను కూటమి ప్రభుత్వం నెరవేర్చాలి




**నగరి, మేజర్ న్యూస్:** అంగన్వాడీలకు జీతాలు పెంచి ఉద్యోగ భద్రత కల్పించండి అంగన్వాడీలను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలి. అంగన్వాడి వర్కర్స్ యూనియన్ జిల్లా గౌరవ అధ్యక్షులు ఎఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి కోదండయ్య డిమాండ్ చేశారు. నగరిలో ఉన్న అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ అసోసియేషన్ (ఏఐటియుసి అనుబంధం) యూనియన్ జనరల్ బాడీ సమావేశం ఆ యూనియన్ నాయకులు శాంతి మునెమ్మ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ముఖ్య అతిథులుగా పాల్గొన్న నాయకులు ఏ ఐ టి యు సి జిల్లా ప్రధాన కార్యదర్శి కోదండయ్య, రాష్ట్రంలో అంగన్వాడీలో పనిచేసేటువంటి అంగన్వాడీ టీచర్లకు జీతాలు పెంచాలని అదేవిధంగా వారిని ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని అనేక పోరాటాలు చేస్తున్నప్పటికీ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు స్పందించడం లేదు.ఇప్పటికైనా రాష్ట్రంలో ఉన్న కూటమి ప్రభుత్వం ఎన్నికల ముందు సమ్మెలో ఉన్న సందర్భంలో మేము అధికారానికి వస్తే జీతాలు పెంచి అంగన్వాడీ సమస్యలు పరిష్కారిస్తామని హామీ ఇవ్వడం జరిగింది .అధికారానికి వచ్చి ఎనిమిది నెలలు పూర్తి అవుతున్న అంగన్వాడి సమస్యలను పరిష్కరించడంలో నిర్లక్ష్యం వహిస్తున్నవి. అంగన్వాడీలకు జీతాలు పెంచి గ్రాడ్యుటీ అమలు చేయాలని మినీ అంగన్వాడీలను మెయిన్ అంగన్ వాడిలుగా గుర్తించాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా మరల అంగన్వాడీలు మరొక పోరాటానికి శ్రీకారం చుడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి కోదండయ్య , ఏఐటి యు సి సీనియర్ నాయకులు వేళన్ సమక్షంలో నగరి అంగన్వాడి ప్రాజెక్టు అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ అసోసియేషన్ (ఏఐటియుసి అనుబంధం)నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగింది.. ప్రాజెక్ట్ అధ్యక్షురాలుగా బుజ్జి కార్యదర్శిగా మునెమ్మ కోశాధికారిగా శాంతి వర్కింగ్ ప్రెసిడెంట్ గా కస్తూరి ఆర్గనైజింగ్ సెక్రటరీగా విజయ ఉపాధ్యక్షులుగా రమణమ్మ సాయం కార్యదర్శిగా నీరజ ఎన్నుకోవడం జరిగింది.

# జిల్లాస్థాయిలో అవార్డులు సాధించిన ఆర్కే అబాకస్ చిన్నారులు

**తిరుపతి రూరల్ మేజర్‌న్యూస్:** ఆర్‌కె.అబాకస్ విద్యార్థిని, రాసమల్లి డోలాషితకు డిస్టిక్ లెవెల్‌లో ప్రథమ బహుమతి సాధించినదని ఆర్కే సంస్థ చైర్మన్ డాక్టర్ తాతిరెడ్డి రామకృష్ణారెడ్డి ఆ చిన్నారిని అభినందిస్తూ మరెన్నో అవార్డులు కూడా సొంతం చేసుకోవాలని రాష్ట్రస్థాయి, జాతీయస్థాయిలో రాణించాలని ఆకాంక్షిస్తున్నారు. ఈ కార్యక్రమంలో ఆర్. కె.విమల మంగళవారం మీడియాతో మాట్లాడుతూ విశ్వం ఎడ్యుటెక్ సంస్థ వారు నిర్వహించిన అబాకస్ ఓరల్ పర్ఫామెన్స్ నందు మా చిన్నారికి ప్రథమ బహుమతి రావడం చాలా సంతోషంగా ఉన్నదని హర్షం వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో చిన్నారి తల్లిదండ్రులు ఈ పోటీల నందు వేల మందిలో ప్రభుత్వ ప్రైవేటు పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు. ఇందులో కూడా ప్రథమ బహుమతి మా కుమార్తెకు రావడం చాలా ఆనంద దాయకమని రాస మల్లి పృధ్వి, ఉమామహేశ్వరి తెలిపారు. ఈ కార్యక్రమంలో అన్నమయ్య జిల్లా బీసీ జనరల్ సెక్రటరీ అనగాని రెడ్డప్ప, వెల్లాలా నరసింహశాస్త్రి ప్రథమ భాష విభాగం, మధు, వీక్ష విద్యాసంస్థ ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.




## సిఎం చంద్రన్న.. మంత్రి లోకేష్ మాటలను శిరసా వహిస్తా

**–ఇన్‌చార్జి వేసుకోవాలని నాపై కుట్ర పన్ని వున్నారు**

**– ఎమ్మెల్యే ఆది మూలము**

**వరదయ్యపాలెం మేజర్‌న్యూస్:** సత్యవేడు నియోజక వర్గం ఎమ్మెల్యే ఆదిమూలం మీద వచ్చిన ఆరోపణలపై మంగళవారం ఆయ న సందించారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నా వ్యక్తిత్వ హసనానికి కొంత మంది పాల్పుడు వున్నారు.నా యొక్క కుటుంభ సభులను కూడ టార్గెట్ చేస్తున్నారు. అంతే కాకుండ అన్నం పెట్టిన తల్లిని కూడ వదలడం లేదన్నారు. నేను నిరంతరం ప్రజల కోసం పనిచేస్తూ ఉన్నాను. నన్ను ఈ విధంగా అడుగు అడుగు నా అవమాన పరుస్తూ నన్ను అనేక విదాలుగా కుట్రలు పన్నుతున్నారు. రాష్ట్ర ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు, మంత్రి లోకేష్ మాటలకు శిరసా వహిస్తా అన్నారు. కొందరు కావాలనే నా పై ఇలాంటి వారిని ఉసి కలిపి నన్ను మానసికంగా హింస్తున్నారు . సత్యవేడు నియోజక వర్గం ఇన్ చార్జి వేసుకోవాలని కుట్రలు చేస్తున్నారు . గతంలో వైయస్ ఆర్ . కాంగ్రెస్ పార్టీ కి చెందిన ఓ పెత్తందారీ నాకు టికెట్ రాకుండ చేశారని, అదే పార్టీ నాకు పార్లమెంట్ టికెట్ ఇస్తామని చెప్పిన కాదని వచ్చే శాశని అన్నారు. అలాంటి సమయంలో నారా చంద్రబా బు నాయుడు, లోకేష్, ఆదరించి అక్కున చేర్చుకుని నాకు టికెట్ ఇచ్చి నన్ను గెలిపించిన వారికి రుణ పడి ఉన్నానని నేను దళిత కుటుంబానికి చెందిన వాడిని కాబట్టి నన్ను మానిసి కంగా వేదించి నన్ను క్షోభకు గురిచేస్తున్నారని మిగిలిన 174 నియోజక వర్గాల్లో ఇంత నీచానికి పాల్పడుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.



## కార్మికులకు పెండింగ్ వేతనాలు ఇవ్వకపోవడం సిగ్గుచేటు

**నాయుడుపేట, మేజర్‌న్యూస్:** నాయుడుపేట మున్సిపాలిటీ కార్మికులు మంగళవారం మున్సిపల్ కార్యాలయం నుండి ర్యాలీగా బయలుదేరి మహాత్మా గాంధీ విగ్రహానికి వినతి పత్రం సమర్పించారు మున్సిపల్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు చాపల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ మున్సిపాలిటీ కార్మికులకు పెండింగ్ వేతనాలు ఇవ్వకపోవడం సిగ్గుచేటని ఆయన తెలిపారు మున్సిపాలిటీ కార్మికులు నాయుడుపేట పట్టణాన్ని పగులు రాత్రి తేడా లేకుండా విధులు నిర్వర్తిస్తున్న వారికి అందాల్సిన కనీస వేతనాలు సకాలంలో అందకపోవడం దుర్మార్గమని తెలిపారు అదే విధంగా కార్మికులకి చెల్లించాల్సిన హెల్త్ అలవెన్స్ ఒక్కొక్కరికి 12,000 చొప్పున సుమారు 12 లక్షల రూపాయలు చెల్లించకుండా కాలయాపన చేయడం మున్సిపాలిటీ అధికారుల నిర్లక్ష్యానికి నిదర్శనమని తెలిపారు 12 లక్షలు రూపాయలు మున్సిపాలిటీ అధికారులు తిన్నారని ఈ అవినీతి బాగోతం పైజిల్లా స్థాయి ఉన్నతాధికారులు విచారణ జరపాలని ఆయన డిమాండ్ చేశారు గత ఏడాది సమ్మె కాలంలో జీతాలు చెల్లించే సందర్భంలో గందరగోళం సృష్టించారని 3000 రూపాయలు వేతనం పెండింగ్ లో పెట్టడం దారుణమని మున్సిపాలిటీ అధికారులు తీరుపై ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు మున్సిపల్ కార్మికులకు సబ్బులు,నూనె, పాదరక్షలు, ఇళ్ల స్థలాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు మున్సిపల్ కార్మికులు సమస్యలు పరిష్కారం కాని పక్షంలో పోరాటాన్ని తీవ్రతరం చేస్తామని ఆయన హెచ్చరించారు ఈ కార్యక్రమంలో మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులు నెలవల హరికృష్ణ మధు మహాలక్ష్మమ్మ శ్యామలమ్మ, ఆరావళి ,మనీ మస్తానయ్య తదితరులు పాల్గొన్నారు.



## మంత్రి వై సత్య కుమార్ యాదవ్‌కి ఘనస్వాగతం

**– బీజేపీ నేత కోలా ఆనంద్**



**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్ :** భారతీయ జనతా పార్టీ రాష్ట్ర సెక్రెటరీ, నియోజకవర్గ పార్టీ కన్వీనర్ కోలా ఆనంద్ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఆరోగ్యం, కుటుంబ సంక్షేమ, వైద్య, విద్య శాఖ మంత్రి వై. సత్య కుమార్ యాదవ్ ని తిరుపతి అంతర్జాతీయ విమానాశ్రయంలో కలంకారీ పట్టు వస్త్రంతో సత్కరించి కోలా ఆనంద్ ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం మంత్రిని శ్రీకాళహస్తీశ్వరా స్వామి దేవస్థాన శేషవస్త్రం కప్పి, తీర్థప్రసాదాలు ఇవ్వడం జరిగింది. తదుపరి శ్రీకాళహస్తి నియోజకవర్గ బీజేపీ నేతలు, కార్యకర్తలు పుష్పగుచ్ఛాలుతో మంత్రిని సత్కరించారు. ఈ స్వాగత కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర సెక్రటరీ, అసెంబ్లీ పార్టీ కన్వీనర్ కోలా ఆనంద్‌తో పాటు నియోజకవర్గ భారతీయ జనతా పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## ద్విచక్ర వాహనాల వేలం

**తిరుపతి రూరల్, మేజర్‌న్యూస్:** ఎక్సైజ్ ప్రొహిబిషన్ తిరుపతి రూరల్ వారు వివిధ కారణాలు చేత సీజ్ చేయబడిన రెండు ద్విచక్ర వాహనములను వేలము వేయబడుననీ తెలియజేశారు. ఆసక్తి గలవారు గురువారం అనగా రేపు ఉదయం 10 గంటలకి ఎంఆర్ పల్లి తిరుపతి రూరల్ ఎక్సైజ్ కార్యాలని సంప్రదించవచ్చునన్నారు.

## వైకాపా నేత ను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే



**ఓజిలి, మేజర్‌న్యూస్:** ఓజిలి గ్రామానికి చెందిన వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు ఉప సర్పంచ్ ముమ్మడి సుబ్బారావు యాదవ్ ను మాజీ ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య పరామర్శించారు. ఈ సందర్భంగా ముమ్మడి సుబ్బారావు యాదవ్ ఆరోగ్య పరిస్థితులను ఎమ్మెల్యే అడిగి తెలసుకున్నారు. త్వరగా కోలుకొని ప్రజాక్షేత్రంలోకి రావాలని ఆయన కోరారు. ఈయన వెంట వైఎస్ఆర్సిపి మండల కన్వీనర్ పాదర్తి హరినాథ్ రెడ్డి, మాజీ మండల కన్వీనర్ దేశిరెడ్డి మధుసూదన్ రెడ్డి ఉన్నారు.

## అక్రమ రేషన్ బియ్యం పట్టివేత వ్యక్తి అరెస్ట్



**గుడిపాల, మేజర్‌న్యూస్:** గుడిపాలలో సి బండపల్లి వద్ద ముందస్తు సమాచారం మేరకు పోలీసులు తనిఖీ చేస్తుండగా సుమారు 850 కేజీల తమిళనాడురేషన్ బియ్యం పట్టుకున్నారు. బియ్యంతో పాటు ఆటోను స్వాధీనం చేసుకున్నారు. వివరాల మేరకు తమిళనాడు రాష్ట్రానికి చెందిన గుడియాత్తం తాలూకా రాజ వేలు కుమారుడు అయ్యప్పన్,ఆటోలో అక్రమంగా తమిళనాడు నుండి చిత్తూరు అక్రమంగా బియ్యాన్నితరలిస్తున్నాడు. బండపల్లి వద్ద కాపు కాచి పోలీసులు,అక్రమ రవాణా చేస్తున్న వ్యక్తిని అరెస్టు చేసి ఆటోని స్వాధీనం చేసుకున్నట్లు ఎస్సై రామ్మోహన్ తెలిపారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ రామ్మోహన్ తెలిపారు. ఎలాంటి అసంఘటిత కార్యక్రమాలు ఎవరైనా చేపడితే తమ దృష్టికి తీసుకురావాలని ఎస్ఐ రామ్మోహన్ తెలిపారు. వారి వివరాలను గోప్యంగా ఉంచుతామని ఎస్సై తెలిపారు.

## ఎమ్మెల్యే బొజ్జల చొరవతో వీధి వ్యాపారులకు స్థలాలు

**– ఏఐటీయూసీ అండతో వీధి వ్యాపారులకు న్యాయం**



**శ్రీకాళహస్తి, మేజర్ న్యూస్ :** ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి చొరవతో పట్టణ అధ్యక్షులు విజయ్ కుమార్. చెంచయ్య నాయుడు. అధికారులు సహకారంతో వీధి వ్యాపారులకు స్థలాలు కేటాయించినందుకు ఏఐటియుసి నాయకత్వం వారికి అభినందనలు తెలియజేశారు. శ్రీకాళహస్తి పట్టణం సినిమా హల్ వీధిలో మార్కెట్ లైన్ దగ్గర గత 30 సంవత్సరాలుగా వ్యాపారాలు చేస్తున్న చిరు వ్యాపారులను ప్రజలకు, వాహనదారులకు ఇబ్బందికరంగా ఉన్నందువలన గౌరవ హైకోర్టు ఆదేశాల మేరకు వారిని అక్కడి నుండి తొలగించి, వారికి ప్రత్యామ్నాయ స్థలాలు ఏర్పాటు చేయాలని అధికారులకు తెలియపరచడం జరిగింది. వీధి వ్యాపారుల సంఘం ఆధ్వర్యంలో ఎమ్మెల్యే ని కలిసి 2014 వీధి వ్యాపారుల చట్టం ప్రకారం తొలగించిన వ్యాపారులకు ప్రత్యామ్నాయ స్థలాలు చూపాలని కోరడం జరిగింది. సంబంధిత అధికారులతో చర్చించి వ్యాపారులందరికీ న్యాయం చేస్తామని హామీ ఇవ్వడం జరిగింది. మంగళవారం శ్రీకాళహస్తి పట్టణ అధ్యక్షులు విజయ్ కుమార్ , చెంచయ్య నాయుడు. ఏఐటీయూసీ నాయకత్వంతో కలిసి వ్యాపారుల సమస్యలపై కమిషనర్ తో చర్చించి వ్యాపారులకు స్థలాలు కేటాయించిన ఎండార్స్ మెంట్ లెటర్ ఇచ్చేంత వరకు వారితో పాటు ఉండి ఆర్టీసీ బస్టాండ్ రోడ్డు, ప్రభుత్వ హాస్పిటల్ ఎదురుగా ఉన్నటువంటి బాలుర వసతి గృహం ప్రహరీ మొదలుకొని ప్రహరీ చివరి వరకు వ్యాపారులకు అనుమతి ఇవ్వాలని కమిషనర్ తో మాట్లాడి సమస్యను పరిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ నాయకులు జనమాల గురవయ్య, గోపి, వై. యస్. మణి, వీధి వ్యాపారుల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి సిహెచ్ శివకుమార్, జనార్ధన్, మురళి,కన్నయ్య,రమేష్,లతీఫ్, రజిని తదితరులు పాల్గొన్నారు.

## జగన్ రాష్ట్రాన్ని ఆర్థిక సంక్షోభంలోకి నెట్టారు

**– టీడీపీ రాష్ట అధికార ప్రతినిధి సురేంద్ర కుమార్ వెంకిటీల**



**చిత్తూరు ప్రతినిధి, మేజర్‌న్యూస్:** మాజీ ముఖ్యమంత్రి, వైకాపా అధినేత వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని గత ఐదు సంవత్సరాల పాలనలో ఆర్థిక సంక్షోభంలోకి నెట్టారని టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి సురేంద్ర కుమార్ వెంకటిల పేర్కొన్నారు. మంగళవారం చిత్తూరు నగరంలోని స్థానిక టిడిపి జిల్లా పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో సురేంద్ర కుమార్ మాట్లాడుతూ ప్రభుత్వం అధికారం చేపట్టిన 2019–24 మధ్య కాలంలో రాష్ట్రంలో జగన్ మోహన్ రెడ్డి పాలనలో రాష్ట్రం ఆర్థిక సంక్షోభాన్ని చవిచూసిందన్నారు. వైసీపీ ప్రభుత్వంలో చేసిన లక్షల కోట్ల అప్పులన్నీ వైసీపీ నాయకులు, జగన్ కుటుంబ విలాసాలకే ఖర్చు చేసి రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను దివాళా తీయించారన్నారు. వైకాపా చేసిన 10 లక్షల కోట్లు అప్పుకు అసలు, వడ్డీ కలిపి ఏడాదికి రూ.71వేల కోట్ల చెల్లింపులు చేయాల్సిన భారం కూటమి ప్రభుత్వం పై పడిందని, గతంలో ఏ ప్రభుత్వం పెట్టని విధంగా వివిధ వర్గాలకు రూ.1.40 లక్షల కోట్ల బకాయిలను జగన్ ప్రభుత్వం పెండింగ్ లో పెట్టిందని, కేంద్ర ఆర్థిక సంఘం నిధుల్ని జగన్ ప్రభుత్వం ముందుగానే వాడేశారని, ఆంధ్రప్రదేశ్ ఆర్థిక వ్యవస్థ దివాళా తీసిందని, జగన్ రెడ్డి పాపం కూటమి ప్రభుత్వానికి, రాష్ట్ర ప్రజలకు శాపంగా మారిందని, నేడు రాష్ట్రానికి అప్పులు కూడా పుట్టని పరిస్థితి ఏర్పడిందని,జగన్, ఆయన బృందం రూ . 8 లక్షల కోట్ల ప్రజా సంపదను లూటీ చేసినట్లు కూటమి ప్రభుత్వం అంచనాకు వచ్చిందని, కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఎన్నికల హామీలు , సూపర్ సిక్స్ పథకాలు అమలును మొదలు పెట్టడం జరిగినదని, కూటమి ప్రభుత్వం అధికారం లోకి వచ్చిన మొదటి 7 నెలల్లోనే పింఛను ఒకేసారి రూ. 1000 పెంచి రూ.4 వేలు , దివ్యంగులకు 6 నుండి 15 వేల వరకు 1వ తేదినే ఇళ్ల వద్ద ఇవ్వడం జరుగుతోందని, 1 వ తేదీన సెలవు రోజు అయితే ముందు రోజే పెన్షన్లను పంపిణీ చేస్తున్నదని, ?ఏడాదికి రూ.33 వేల కోట్లు, ఐదేళ్లలో రూ.1,60 లక్షల కోట్లు పింఛన్లకు ఖర్చు చేయనుందని, రాష్ట్రంలో ఎన్ని ఆర్థిక ఇబ్బందులు ఉన్న కూడా కూటమి ప్రభుత్వం సూపర్ సిక్స్ పథకాలు ఆమ్లు చేసి తీరుతుందని తెలిపారు. ఈ విలేఖరుల సమావేశంలో టిడిపి జిల్లా పార్టీ కార్యాలయం కార్యదర్శి మోహన్ రాజ్, టిడిపి సీనియర్ రాష్ట్ర నాయకులు వెంకటేష్ యాదవ్, జిల్లా క్రిస్టియన్ అధ్యక్షులు మేషక్, సురేష్ తదితరులు పాల్గొనినారు.

## ఐఓసీఎల్‌లో ఎన్‌డిఆర్‌ఎఫ్ మాక్ డ్రిల్ నిర్వహణ

**– జిల్లా రెవెన్యూ అధికారి**

**యాదమరి, మేజర్‌న్యూస్:** జాతీయ విపత్తు ప్రతి స్పందన దళం (ఎన్ డి ఆర్ ఎఫ్– నేషనల్ డిజాస్టర్ రెస్పాన్స్ ఫోర్స్) వారి ఆధ్వర్యంలో ఈనెల 5 న యాదమరి మండలం ఐఓసీఎల్ లో జరిగే మాక్ డ్రిల్ లో సంబంధిత అధికారులు అందరూ పాల్గొనాలని జిల్లా రెవిన్యూ అధికారి కె .మోహన్ కుమార్ పేర్కొన్నారు. మంగళవారం జిల్లా సచివాలయం లోని డిఆర్ఓ ఛాంబర్ వద్ద గల సమావేశపు మందిరంలో బుధవారం ఎన్టీఆర్ఎఫ్ వారి చే నిర్వహించ నున్న మాక్ డ్రిల్‌కు సంబంధించి సంబంధిత శాఖల అధికారులతో డిఆర్ఓ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డిఆర్ఓ మాట్లాడుతూ విపత్తు పరిస్థితుల్లో ఎన్డీఆర్ఎఫ్ వారు పాత్ర కీలకమన్నారు. అనుకోకుండా వచ్చే విపత్తుల నుండి ఎలా బయటపడాలి అనే విషయాలను మాక్ డ్రిల్ లో ప్రదర్శించడం జరుగు తుందని తెలిపారు. అనుకోని విపత్కర పరిస్థితులను సమర్థ వంతంగా ఎదుర్కోవడానికి అన్ని సంబంధిత శాఖలు సమన్వయంతో పనిచేయడంలో భాగంగా ముందుగా దాని మీద అవగాహన అవసరమన్నారు. ఇందులో భాగంగానే మాక్ డ్రిల్ కు సంబంధిత అధికారులు అందరూ హాజరుకావాలని సూచించారు. ఈ సమావేశంలో డిజాస్టర్ మేనేజ్మెంట్ డిప్యూటీ కలెక్టర్ అనుపమ, ఎన్ డి ఆర్ ఎఫ్ ఇన్స్పెక్టర్ అనితా సదన్, జిల్లా వ్యవసాయ, పశుసంవర్ధక శాఖల అధికారులు పాల్గొన్నారు.



## క్యాన్సర్ పై అవగాహన కలిగి ఉండాలి

**రొంపిచెర్ల, మేజర్ న్యూస్:** క్యాన్సర్ పై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని రొంపి చెర్ల ప్రాథమిక ఆరోగ్య వైద్యాధికారి డాక్టర్ దినే ష్ కుమార్‌నాయక్ తెలిపారు. మంగళవారం ప్రపంచ క్యాన్సర్ దినోత్సవం సందర్భంగా ఆరోగ్య సిబ్బందితో కలిసి పురవీ ధులలో ర్యాలీ నిర్వహించి, ప్రజలకు అవగాహన కల్పించారు. అలాగే ఆరోగ్య సిబ్బంది, ఆశ కార్యకర్తలతో సమావేశాన్ని నిర్వ హించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ మధ్య కాలంలో క్యాన్సర్ వ్యాధి ఎక్కువ నిర్ధారణ అవుతున్నదన్నారు. సరైన కారణాలు, గుర్తులు లేకుండా పోవడంతో క్యాన్సర్ వ్యాధి చివరి దశలో బయటపడుతున్నదని అన్నారు. దీనిని ప్రారంభ దశలో గుర్తించగలిగితే పూర్తిగా నయం చేయించుకో వచ్చని తెలిపారు. దీనిని దృష్టిలో పెట్టుకొని ప్రతి ఒక్కరూ క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. 30 సంవత్సరాలు పైబడిన మహిళలు, పురుషులు క్యాన్సర్ వ్యాధికి స్క్రీనింగ్ పరీక్షలు చేయించుకోవాలని కోరారు. క్యాన్సర్ వ్యాధిపై అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సీహెచ్ఓ కాంతమ్మ, ఎంపీహెచ్ఎస్, ఎంఎల్ హెచ్‌పీలు, ఏఎన్ఎంలు, ఆరోగ్య సిబ్బంది, ఆశ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## విద్యార్థులు ఆధునిక సాంకేతికతను పెంపొందించుకుని తమ లక్ష్యాలను సాధించాలి

**– కెఇసి వైస్ చైర్మన్ డా ఎన్.సునీల్ రాజ్.**



కుప్పం,మేజర్ న్యూస్: కుప్పం ఇంజనీరింగ్ కాలేజీలో ఇసిఇ విభాగం ఆద్వర్యంతో కెఈసీ టెక్నికల్ ఫస్ట్ –2025 ను అడ్వాన్స్ మైక్రోవేవ్, కాగ్నిటివ్ రేడియో ల్యాబ్ నందు నిర్వహించారు. సివిల్, ఎలక్ట్రికల్, ఎలక్ట్రానిక్స్, మెకానికల్, కంప్యూటర్ సైన్స్,ఎఐ ఎంఎల్,డాటాసైన్సు, విభాగాల నుంచి బీటెక్ విద్యార్థులు పాల్గొని ప్రాజెక్టులను ప్రదర్శించారు. ఈ కార్యక్రమానికి కుప్పం ఇంజనీరింగ్..కాలేజీ వైస్ చైర్మన్ డా .ఎన్ .సునీల్ రాజ్ ముఖ్య అతిథిగా పాల్గొని ప్రాజెక్ట్ ఎక్సపోను ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ విద్యార్థులు ఆధునిక సాంకేతికతను పెంపొందించుకుని తమ లక్ష్యాలను సాధించాలన్నారు . విద్యార్థుల లక్ష్య సాధనకు ఈ ప్రాజెక్ట్ ఎక్సపో ఒక వేదిక అని అన్నారు. ప్రాజెక్ట్ ఎక్సపో లతో విద్యార్థులు లోని సృజనాత్మకతను వెలికితీసి నూతన టెక్నాలజీ తెలుసుకొనే అవకాశం కలుగుతుందన్నారు. ప్రస్తుతం ఆర్టిఫిషల్ ఇంటిలిజెన్సు టెక్నాలజీని వివిధ ఇంజనీరింగ్ టెక్నాలజీ లలో ఏవిధంగా ఉపయోగపడుతుందో వివరించారు విద్యార్థులు తమ మాడ్యూల్స్ ను ఉత్పత్తిగా మార్చడానికి, భవిష్యత్తులో పేటెంట్ ఫైల్ చేసే విదంగా పరిశోధన చేయ అన్నారు . ఈ సందర్భంగ స్త్రీల భద్రత,సౌరశక్తి, బ్యాటరీ టెక్నాలజీ, హోమ్ ఆటోమిషన్, డ్రోన్ టెక్నాలజీ, రాడార్ల కు సంబంధించి మొత్తం 28 బృందాలు (80 మంది విద్యార్థులు) వారి వినూత్న ప్రాజెక్ట్ మాడ్యూల్స్, చార్టతో ప్రదర్శించారు. ఆర్ అండ్ బి డైరెక్టర్ ఈసిఇ విభాగాధిపతి డాక్టర్ జి.ఎస్.కోదండ రామయ్య ఇంజనీరింగ్, సైన్స్, టెక్నాలజీ, మేనేజ్మెంట్ రంగంలో విద్యార్థుల ఆవిష్కరణలు, పరిశోధనలను ప్రోత్సహించడానికి ఈ కార్యక్రమం జరపడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రొఫెసర్లు డా కె.రసదురై, డా వి.శేఖర్ నిర్వహించారు, డా పి.అజయ్‌కుమార్ రెడ్డి పిడా ఎస్.జ్ఞానమూర్తి, డా. నవీన్‌కుమార్, డా.సంతోష్, డా.వివిఎస్ సతీష్ జ్యూరీ సభ్యులుగా వ్యవహరించారు, పిఆర్ఓ ప్రవీణ్ కుమార్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# వైభవంగా రథసప్తమి వేడుకలు

## సూర్యప్రభ వాహనంతో మొదలైన రథసప్తమి వేడుకలు

తేజో నిధి, సకల రోగ నివారకుడు, ప్రకృతి చైతన్య ప్రదాత అయిన సూర్యని వాహనంగా అధిరోహించి భక్తులను కటాక్షించారు మలయప్పస్వామి. రథసప్తమిని పురస్కరించుకొని తిరుమాఢ వీధుల్లో విహరిస్తూ మలయప్పస్వామి సూర్యప్రభ వాహనంపై దర్శనమిచ్చారు. తిరుమాఢ వీధుల్లో విహరిస్తున్న మలయప్ప స్వామి వారిని దర్శించుకునేందుకు అశేష సంఖ్యలో భక్తులు తిరుమాఏ వీధులు చేరుకుని గోవిందుడికి మంగళ హారతులు పలికారు. రథసప్తమి వేడుకల్లో ప్రథమ వాహనంగా సూర్యనారాయణుడు సూర్య ప్రభా మధ్యస్థుడై దివ్యకిరణ కాంతుల్లో ప్రకాశిస్తూ సూర్యప్రభ వాహనంలో దర్శనమిచ్చారు.









## సర్వ భూపాల వాహనంపై సర్వభూపాలుడు

శ్రీనివాసుడి వాహనసేవలతో తిరుమల ఇల వైకుంఠాన్ని తలపిస్తుంది. తిరువీధులలో జరుగుతున్న వాహనసేవలు భక్తులను పులకింపజేస్తున్నాయి. ఆ దేవదేవుడు సర్వభూపాల వాహనంపై ఊరేగుతూ భక్తులకు కటాక్షం ప్రసాదించారు. భూపాలకలందరూ అధికార సంపన్నులే...ఆ అధికారం దుర్వినియోగం కాకుండా ఉండాలంటే వారు భగవత్సేవాపరులు కావాలి. భూపాల వాహనంలో కొలువైన స్వామిని దర్శిస్తే...భక్తకోటికి తగిన రాజ్యసుఖ ప్రాప్తి కలుగుతుందన్నది భావన.

## శాస్త్రోక్తంగా చక్రధారుడి చక్రస్నానం

**పుష్కరిణిలో పుణ్యస్నానాలు ఆచరించిన భక్తులు**



సూర్యజయంతి పర్వదినం పురస్కరించుకుని తిరుమల శ్రీవారి ఆలయంలో రథసప్తమి వేడుకలు వైభవంగా సాగుతున్నాయి. ఇందులో భాగంగా ఇవాళ మధ్యాహ్నం రెండు గంటల నుండి మూడు గంటల నడుమ చక్రస్నాన మహోత్సవాన్ని శాస్త్రోక్తంగా ఆలయ అర్చకులు నిర్వహించారు. శ్రీవారి పుష్కరిణిలో సుదర్శనచక్రత్తాళ్వార్లకు ప్రత్యేక తిరుమంజనం శాస్త్రోక్తంగా నిర్వహించారు. అనంతరం సుదర్శన చక్రాన్ని పవిత్ర పుష్కరిణీలో ముంచి, స్నానం చేయించారు. అర్ఘ్యపాద నివేదనలో భాగంగా పాలు, పెరుగు, తేనె, కొబ్బరినీళ్లు, పసుపు, గంధంతో స్నపనం నిర్వహించారు. వీటిని శంఖనిధి, పద్మనిధి, సహస్రధార, కుంభధారణలతో వైఖానస ఆగమయుక్తంగా స్నపనం నిర్వహించారు. ఉపనిషత్తు మంత్రములు, దశశాంతి మంత్ర ములు, పురుషసూక్తం, శ్రీసూక్తం, భూ సూక్తం, నీలాసూక్తం, విష్ణుసూక్తం వంటి పంచసూక్త మంత్రములు, దివ్యప్రబంధం లోని అభిషేక సమయంలో అనుసంధానము చేసే వేదాలను టిటిడి వేదపారాయణదారులు పారాయణం చేశారు. అభిషేకానంతరం వివిధ పాశురాలను పెద్ద జీయ్యంగార్, చిన్న జీయ్యంగార్లు పఠించారు. అన్ని సేవలూ సఫలమై లోకం క్షేమంగా ఉండడానికీ, భక్తులు సుఖశాంతుల్తో ఉండడానికి చక్రస్నానం నిర్వహించారు.

**తిరుమల, మేజర్‌న్యూస్:**

## కల్పవృక్షంపై కోనేటి రాయుడు

తిరుమలలో రథసప్తమి వేడుకలు అంబరాన్నంటుతున్నాయి. మలయప్పస్వామి వివిధ వాహనాలపై మాడా వీధులలో ఊరేగుతు భక్తులను కనువిందు చేశారు. శ్రీదేవి, భూదేవి సమేతుడైన శ్రీవారు కల్పవృక్షవాహానంపై విహరిస్తు భక్తులకు అభయం ఇచ్చారు. కోరిన కోర్కెలు తీర్చే కల్పవృక్షం పై స్వామి వారి వాహన యాత్ర మాడా వీధులలో వైభోగంగా సాగింది.



## చిన్నశేష వాహనంపై మలయప్పస్వామి

సూర్యజయంతి వేడుకలు రంగరంగ వైభవంగా సాగుతున్నాయి. రథసప్తమి వేడుకలలో భాగంగా మలయప్పస్వామివారు ఐదుతలల చిన్నశేష వాహనంపై దర్శనమిచ్చారు. పురాణ ప్రాశస్త్యం ప్రకారం చిన్నశేషుడిని వాసుకి(నాగలోకానికి రాజు)గా భావిస్తారు. శ్రీ వైష్ణవ సంప్రదాయాను సారం భగవంతుడు శేషి, ప్రపంచం శేషభూతం. శేషవాహనం ఈ శేషిభావాన్ని సూచిస్తుంది. చిన్నశేష వాహనాన్ని దర్శిస్తే కుటుంబ శ్రేయస్సుతో పాటు కుండలినీయోగ సిద్ధిఫలం లభిస్తుందని ప్రశస్తి.



## గరుడ వాహనంపై జగత్ రక్షకుడు

మలయప్ప స్వామి వారి వాహన సేవలలోనే అత్యంత ప్రధానమైన గరుడ వాహనం. రథసప్తమి వేడుకల్లో మూడవవాహనంగా గరుడాళ్వార్‌పై అధిరోహించిన మలయప్ప స్వామి నాలుగు మాడా వీధులలో ఊరేగుతు భక్తులకు దర్శనమిచ్చారు. వజ్రవైడూర్యాల ధగధగలతో శ్రీనివాసుడు తిరువీధులలో దేదీప్యమానంగా వెలుగొందాడు.





## హనుమంతునిపై వెంకటేశ్వరుని కటాక్షం

మలయప్ప స్వామి అధిరోహించి భక్తులకు కటాక్షం ప్రసాదిస్తున్నారు. రథసప్తమి వేడుకలలో భాగంగా శ్రీవారు హనుమంత వాహనంపై మాడా వీధులలో ఊరేగుతు భక్తులకు దర్శనమిచ్చారు. చిరంజీవి అయిన హనుమంతుడు శ్రీనివాసుని భుజస్కందాలపై మోస్తూ తిరుమాడా వీధులలో ఊరేగారు.



## చంద్రప్రభ వాహనంతో ముగిసిన రథసప్తమి వేడుకలు

రథసప్తమి వేడుకలలో భాగంగా శ్రీనివాసుడు చివరిగా చంద్రప్రభవాహనంపై మాడా వీధులలో ఊరేగుతు భక్తులకు దర్శనమిచ్చాడు. ఇప్పటికే ఆరు వాహనాల పై భక్తులకు దర్శనమిచ్చి ఆశేష భక్తజనవాహినిని కనువిందుచేసిన మలయప్ప స్వామి చివరిగా చంద్రప్రభవాహనంపై తిరువీధులలో ఊరేగారు. చంద్రుడు శివునికి భూషణమైతే వెంకటాచలపతికి చంద్రప్రభవాహనంగా వుండటమే విశేషం. చంద్రోదయం కాగానే కలువలు వికసిస్తాయ్...సాగరం ఉప్పొంగుతుంది. అదే విధంగా చంద్రప్రభవాహనంపై స్వామిని చూడగానే భక్తుల హృదయాలు ఆనందంతో పారవశ్యానికి గురౌతాయ్. ఉదయం సూర్యప్రభవాహనంతో మొదలైన శ్రీవారి వాహన సేవ వైభోగం రాత్రి జరిగిన చంద్రప్రభవాహన సేవతో ముగిసింది. ఈ కార్యక్రమంలో టీటీడీ చైర్మన్ బి.ఆర్.నాయుడు, ఈఓ శ్యామరావు, అదనపు ఈవో వెంకయ్య చౌదరి, పాలకమండలి సభ్యులు పలువురు ప్రముఖులు పాల్గొన్నారు.



## బలహీనవర్గాలకు బ్యాంకులు ఋణాలు ఇవ్వాలి

**- మాజీ ఎంపీ చింతామోహన్**




**చిత్తూరు ప్రతినిధి మేజర్‌న్యూస్:** ఎస్సీ ఎస్టీ, ఓబిసి లాంటి బలహీనవర్గాలకు బ్యాంకు ఋణాలు ఇవ్వాలని మాజీ ఎంపీ చింత మోహన్ పేర్కొన్నారు. మంగళవారం చిత్తూరు నగరంలోని స్థానిక గాంధీ విగ్రహ కూడలి నందు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మాజీ ఎంపీ చింతామోహన్ మీడియాతో మాట్లాడుతూ బ్యాంకులు కార్పొరేట్ సంస్థలకు, సంపన్న వర్గాలకు చెందినవారికి ఋణాలు ఇచ్చి, బలహీన వర్గాలను విస్మరిస్తున్నాయని దారిద్ర్యరేఖ కొద్దిగా ఉన్న వర్గాలతో పాటు, బలహీన వర్గాలకు ఆర్థికంగా అండగా ఉండాలని తెలియజేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చిత్తూరు జిల్లాకు చెందిన నాయకుడిగా ఉండి జిల్లా అభివృద్ధికి కృషి చేయలేదన్నారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ నాయకుడు తదితరులు పాల్గొన్నారు.

## సుబ్రహ్మణ్య స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు



**కార్వేటినగరం మేజర్‌న్యూస్:** పుష్కరిణి కుమారగిరిపై వెలసిన శ్రీ వల్లి దేవసేన సమేత సుబ్రమణ్య స్వామి ఆలయంలో మంగళవారం ఉదయం ఆలయంలో అభిషేక ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయం దర్శించుకున్న భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు భక్తులు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

**వేణుగోపాల స్వామి ఆలయంలో అన్నదానం:** శ్రీ రుక్మిణి సత్యభామ సమేత శ్రీ వేణుగోపాల స్వామి ఆల యంలో ఎస్ఆర్ పురం మండలం పిల్లి గుండ్లపల్లి గ్రామ వాస్తవ్యులు పంగులూరు గుణశేఖర్ నాయుడు కుమారులు గిరిబాబు నాయుడు స్వామివారి సన్నిధిలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధికారి సురేష్‌కుమార్ సిబ్బంది పాల్గొన్నారు.



## వేణు గోపాల స్వామి ఆలయనికి వంట పాత్రలు వితరణ

**కార్వేటినగరం (మేజర్ న్యూస్):** కార్వేటి నగరం వెలసిన రుక్మిణి సత్యభామ సమేత శ్రీ వేణు గోపాల్ స్వామి ఆలయానికి డాక్టర్ బి. ఝాన్సీ బి. మురళి గోపాల్ (శ్రీ వేణుగోపాలస్వామివారి ఆలయమ్ములో వీరి కుమార్తె వివాహాము ఆయన సందర్భంగా వేణుగోపాల స్వామి ఆలయానికి (12) పన్నెండు ఇత్తడి వంట (ప్రసాద పాత్రలు)ఆలయంలో ప్రసాద తయారీకి ఉపయోగ పడేవిధంగా డొనేషన్ గా సమర్పించడమైనది :చెంచుగార్ల కృష్ణమూర్తి, తిరుపతి వీరి తాత జ్ఞాపకార్థం శ్రీ వేణుగోపాలస్వామివారి పై విశేషమైన భక్తి తో ఆలయానికి ఉపయోగపడే విధంగా నాదస్వరము డొనేషన్‌గా సమర్పించడమైనది. దేవేంద్రన్ (దేవా రెడ్డి) నారాయణ రెడ్డి కార్వేటినగరం : వీరికి శ్రీ వేణుగోపాలస్వామివారు ఆశీస్సులతో మనుమ సంతాన ప్రాప్తి కలిగినదని స్వామి వారి పై విశేషమైన భక్తితో ఆలయానికి ఉపయోగపడే విధంగా అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆలయ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.



## ముత్తూట్ ఫైనాన్స్ 80 వార్షికోత్సవం

**కార్వేటినగరం (మేజర్ న్యూస్):** కార్వేటినగరం మేజర్ పంచాయతీలో ఉన్న ముత్తూట్ ఫైనాన్స్ 80 వార్షికోత్సవ సందర్భంగా ప్రత్యేక ప్రార్థనలు పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా కస్టమర్లకు శుభా కాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మేనేజర్ గుణ శేఖర్, సిబ్బంది సోమశేఖర్ మహేష్ చెన్నకేశవులు పాస్టర్ ఆశీర్వాదం తదితరులు పాల్గొన్నారు.



# గోమాత పోరంబోకు భూములు కబ్జా కాపాడండి

**- శ్రీకాళహస్తి జనసేన ఇంఛార్జి వినుత కోటాకి కోబాక గ్రామం దళిత రైతులు వినతి**



**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్ :** శ్రీకాళహస్తి నియోజకవర్గం, ఏర్పేడు మండలం, కోబాక పంచాయతీ రెవెన్యూ సర్వే నంబర్ 174 లో 123.5 ఎకరాలు ప్రభుత్వ గోవు పోరంబోకు స్థలం దళితులు, రైతులు గోవులు మేత కొరకు ప్రభుత్వం కేటాయించింది. ఎన్నో ఏళ్లుగా రైతులు ఈ స్థలం పశువులు, గొర్రెలు మేత కొరకు ఉపయోగించుకునే వారు. గత వైసీపీ ప్రభుత్వంలో ఈ స్థలాన్ని కబ్జాలు చేసి లక్షలకు అమ్ముకుని ఇల్లు నిర్మించుకున్నారని, ఇప్పుడు కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక కూడా కొంత మంది ప్రభుత్వ స్థలాన్ని అన్యాయంగా ఆక్రమించుకుని లక్షలకు అమ్ముకుని ఇళ్ళ నిర్మాణం చేపడుతున్నారని గ్రామస్థులు, దళితులు శ్రీకాళహస్తి నియోజకవర్గం జనసేన పార్టీ ఇంఛార్జి శ్రీమతి వినుత కోటా దృష్టికి తీసుకుని వచ్చారు. మంగళవారం వినుత కోట కోబాక గ్రామంలో ఆ ప్రభుత్వ భూమి ఉన్న ప్రదేశానికి వెళ్లి సందర్శించి అక్కడ ఉన్న రైతులు, దళితులు, మహిళలతో సమస్య గురించి నేరుగా తెలుసుకున్నారు. ఈ సర్వే నంబర్ 174 గోవు పోరంబోకు స్థలానికి గతంలో కూడా కబ్జాలకు గురి అవుతుందని హైకోర్టులో స్టే ఆర్డర్ కూడా ఉందని గ్రామస్థులు తెలిపారు. హైకోర్టు స్టే ఉన్నా కూడా కబ్జాలు చేసి దర్జాగా లక్షలకు అమ్ముకుని ఇళ్ళ నిర్మాణం చేస్తున్నారని గ్రామస్థులు వాపోయారు. తప్పకుండా వారి సమస్యను ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ దృష్టికి, జిల్లా కలెక్టర్‌కి, రెవెన్యూ అధికారుల దృష్టికి తీసుకుని వెళ్లి సర్వే నంబర్ 174 లో ఉన్న 123.5 ఎకరాలు ప్రభుత్వ గోవు మేత పోరంబోకు భూమిని సర్వే చేపించి కబ్జా కాకుండా చేసి రైతులకు , దళితులకు న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు. ఇది వరకే కబ్జా చేసిన వారిపై చర్యలు తీసుకుని భూములను వెనక్కి తీసుకునేలా చేస్తామని తెలిపారు. ఆక్రమణలు చేసిన వారు ఎంతటి వారైనాసరే రైతుల వైపు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ న్యాయం జరిగేలా చేస్తామని రైతులకి వినుత కోటా హామీ ఇవ్వడం జరిగింది.


మీ భూమి
AP Land Records - అడంగల్, 1 బి

Adangal Report

| [illegible]: Tirupati - తిరుపతి | | | | [illegible]: Tirupati - తిరుపతి | | | | గ్రామం: KOBAKA - కోబాక | | | | Survey No.: 174 | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| [illegible] | [illegible] | [illegible] | [illegible] | [illegible] | [illegible] | [illegible] | [illegible] | [illegible] | [illegible] | [illegible] | [illegible] | [illegible] | [illegible] | [illegible] | [illegible] |
| 1 | 2 | 3 | 4 | 5 | 6 | 7 | 8 | 9 | 10 | 11 | 12 | 13 | 14 | 15 | 16 |
| 1 | 174 | 123.58 | 123.58 | 0.0 | [illegible] | 0.0 | [illegible] | unknown | 0.0 | 600051 | [illegible] | [illegible] | 122.58 | unknown | |
| 2 | 174 | 123.58 | 123.58 | 0.0 | [illegible] | 0.0 | [illegible] | unknown | 0.0 | 600051 | [illegible] | [illegible] | 0.5 | - | |
| 3 | 174 | 123.58 | 123.58 | 0.0 | [illegible] | 0.0 | [illegible] | unknown | 0.0 | 600051 | [illegible] | [illegible] | 0.5 | - | |

The information contained made available through "http://meebhoomi.ap.gov.in/" web site is for information only and cannot be utilised as certified / authenticated copy for producing in any court or for enforcing any legal claims etc under the existing relevant Acts / Rules framed by the Government of Andhra Pradesh in this context. This is not an Official App of AP Govt.

## తిరుపతి జిల్లా కాంగ్రెస్ కమిటీ ఉపాధ్యక్షుడిగా తుమ్మ దేవదానం నియామకం

**తడ, మేజర్‌న్యూస్:** మండలంలోని ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మంగళవారం ప్రత్యేక నియామక కార్యక్రమం జరిగింది. ఈ సమావేశంలో రాష్ట్ర పీసీసీ అధ్యక్షులు వైయస్ షర్మిల రెడ్డి ఉత్తర్వుల మేరకు, తిరుపతి జిల్లా డిసిసి అధ్యక్షుడు బాలగురవం బాబు అధ్యక్షతన తుమ్మ దేవదానం ను తిరుపతి జిల్లా కాంగ్రెస్ కమిటీ ఉపాధ్యక్షుడు (వైస్ డిసిసి)గా నియమించారు. ఈ కార్యక్రమంలో



కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, వివిధ మండలాల అధ్యక్షులు, పార్టీ కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. తుమ్మ దేవ దానం నియామకం పట్ల నాయకులు హర్షం వ్యక్తం చేశారు. పార్టీ బలోపేతానికి, ప్రజలకు మరింత చేరువ కావడానికి ఆయన చేస్తున్న కృషిని పలువురు ప్రశంసించారు. అవకాశాన్ని సద్వినియోగం చేసు కుని, పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు కట్టుబడి ఉంటా నని తుమ్మ దేవదానం ఈ సందర్భంగా చెప్పారు. ప్రజాసమస్యల పరి ష్కారానికి, పార్టీ శక్తిని పెంచేందుకు సమష్టిగా కృషి చేస్తానని హామీ ఇ చ్చారు. ఈ కార్యక్రమంలో పలువురు కాంగ్రెస్ నేతలు ప్రసంగించి, పా ర్టీకి ఆయన అందించే సేవలు మరింత మన్ననీయంగా మారాలని ఆ కాంక్షించారు. కాంగ్రెస్ పార్టీకి తిరుపతి జిల్లాలో మరింత బలాన్ని అం దించేందుకు ఇది ఉపయోగపడుతుందని అభిప్రాయపడ్డారు. కార్య క్రమంలో పలువురు ముఖ్య నాయకులు పాల్గొన్నారు, వారిలో పార్టీ సీనియర్ నేతలు, మండలాధ్యక్షులు, యూత్ కాంగ్రెస్ ప్రతినిధులు తదితరులు ఉన్నారు. తుమ్మ దేవదానంకి అభినందనలు తెలియజేస్తూ, పార్టీ భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని కోరారు.

## 36వ జాతీయ రహదారి భద్రత మాసోత్సవాలు

**పలమనేరు మేజర్‌న్యూస్ :** పట్టణ సమీపంలోని గుడియాత్తం రోడ్డు వద్ద ఉన్న ఎలీనా బెట్టిని పాఠశాలలో మంగళవారం ఎంవిఐ మధుసూదన్ ఆధ్వర్యంలో 36వ జాతీయ రహదారి భద్రత మాసో త్సవాలు ఘనంగా నిర్వహించారు. జనవరి 16వ తేదీ నుండి ఫిబ్రవరి 15వ తేదీ ఈ రహదారి భద్రత ఉత్సవాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... హెల్మెట్ ధారణ ప్రాణానికి రక్షణ, సెల్ ఫోన్ లో మాట్లాడుతూ వాహనము నడుపుట అత్యంత ప్రమాదకరం అన్నారు. మద్యం సేవించి వాహనం నడపరాదు. అతివేగంతో వాహనాలు నడపరాదు. వాహనాలు నడిపేటప్పుడు సీటు బెల్టు ధరించాలి. పరిమితికి మించి ఆటోలలో ప్రయాణించరాదు. వాహనాలు క్రాస్ చేసేటప్పుడు ఎనుకు ముందర చూసిన తర్వాత క్రాస్ చేయవలెను. వాహనాన్ని నడిపేటప్పుడు మీ కుటుంబాన్ని గుర్తుంచుకోవాలని తెలిపారు. పాఠశాలలో చదువుకుంటున్న విద్యార్థినీ విద్యార్థులకు డ్రైవింగ్ లైసెన్స్ గురించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ తో పాటు ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.




## శృతికి ఎస్వీయూ డాక్టరేట్



**తిరువతిరూరల్ మేజర్ న్యూస్:** శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయ ఈసి ఈ విభాగ పరిశోధక విద్యార్థిని ఎస్. శృతి డాక్టరేట్ పొందారు. ఆచార్య బి. అనురాధ పర్య వేక్షణలో "యాన్ ఎఫిషియంట్ అప్రోచ్ ఫర్ ఐడెంటిఫికేషన్ ఆఫ్ ఫైర్ యూజింగ్ డీప్ లెర్నింగ్ టెక్నిక్స్" అనే అంశంపై సిద్ధాంత గ్రంథాన్ని వర్సిటీ కి సమర్పించారు. ఈ మేరకు ఎస్వీయూ పరీక్షల అధికారి దామ్లా నాయక్ ఆమె కూ డాక్టరేట్ ప్రధానం చేస్తున్నట్టు తెలిపారు. శృతి రచించిన ఐదు పరిశోధనా వ్యాసాలు ప్రముఖ జర్నల్స్ ప్రచురితమయ్యాయి. రెండు అంతర్జాతీయ సదస్సులో పాల్గొని పరిశోధనా పత్రాలు సమర్పించారు. ఫైర్ డిటెక్షన్ అంశంపై రాసిన పరిశోధనా వ్యాసానికి పాండిచ్చేరి నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ ఉత్తమ పరిశోధనా పత్రం అవార్డు ఇచ్చారు.